http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శనివారం 24 మే 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5    వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad


విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

- అలకలు , బహిరంగ విమర్శలు, బాహాబాహీ బలప్రదర్శనలు సర్వసాధారణం.
- ఇన్ని జరిగినా, జరుగుతున్నా.. తెలంగాణలో రేవంత్ సారథ్యంలో అధికారం చేపట్టి అలా ముందుకు సాగుతోంది కాంగ్రెస్ ప్రభుత్వం.
- కొందరు రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు జీవన్ రెడ్డి నియోజకవర్గం అంటేనే హడలిపోతున్నారు.



# హస్తంలో వార్!

## కాంగ్రెస్‌లో సీనియర్లు వర్సెస్ జూనియర్లు..

హైదరాబాద్

తెలంగాణ కాంగ్రెస్ లో సీనియర్లు వర్సెస్ జూనియర్లు మధ్య వార్ పార్టీకి కొత్తకాదు. అలకలు , బహిరంగ విమర్శలు, బాహాబాహీ బలప్రదర్శనలు సర్వసాధారణం. ఇన్ని జరిగినా, జరుగుతున్నా.. తెలంగాణలో రేవంత్ సారథ్యంలో అధికారం చేపట్టి అలా ముందుకు సాగుతోంది కాంగ్రెస్ ప్రభుత్వం. తాజాగా కరీంనగర్ జిల్లా జగిత్యాల నియోజకవర్గంలో జరుగుతున్నరాజకీయ రచ్చ సీఎం రేవంత్ రెడ్డికి కొత్త తలనొప్పిగా మారింది. కొందరు రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు జీవన్ రెడ్డి నియోజకవర్గం అంటేనే హడలిపోతున్నారు. అక్కడ సొంతపార్టీలో? వర్గపోరులో తామెందుకు ఇరుక్కోవడం అనుకుని జగిత్యాలకు దూరంగా ఉంటున్నారు. తాజాగా మంత్రి పొంగులేటి ముందే జీవన్ రెడ్డి ఆగ్రహం చూసిన కాంగ్రెస్ నేతలకు పార్టీలో ఏం జరుగుతుందో అర్థంకాని అయోమయం నెలకొంది. ఇక మీ రాజ్యం.. మీరే ఏలుకోండి.. అంటూ పొంగులేటి ముఖంమీదే అనేశారు జీవన్ రెడ్డి. రాకరాక కాంగ్రెస్ కు అధికారం చేతికొస్తే ,అదేపార్టీలో ఉన్న సీనియర్ నేత జీవన్ రెడ్డి అలా అనేశారేంటి, ఆయన అంతలా రగిలిపోవడం వెనుక ఏం జరుగుతోంది అనే ఆసక్తి తెలంగాణ రాజకీయాల హీటెక్కిస్తోంది.తెంగాణ కాంగ్రెస్‌లో జీవన్ రెడ్డి వీహెచ్ తరువాత అంతటి సీనియర్ నేత, ఆరు సార్లు ఎమ్మెల్యేగా , ఓసారి ఎమ్మెల్సీగా గెలుపొందిన జీవన్ రెడ్డిని తెలంగాణ - మిగతా3లో



## కోటాలోనే విద్యార్థులు ఎందుకు చనిపోతున్నారు?

- ప్రభుత్వాన్ని నిలదీసిన సుప్రీం
- ఈ ఏడాది ఇప్పటికే 14 మంది విద్యార్థులు బలవంతంగా ప్రాణాలు తీసుకోవడాన్ని తీవ్రంగా పరిగణించిన సుప్రీంకోర్టు
- రాష్ట్ర ప్రభుత్వంగా ఏం చేస్తున్నారంటూ నిలదీసింది.

## ఎన్నిసార్లైనా ప్రధానిని కలుస్తా..

# నిధులు తెస్తా

- మెదక్ జిల్లా అంటే ఇందిరమ్మ.. ఇందిరమ్మ అంటే మెదక్ జిల్లా
- ఎన్నికలప్పుడే రాజకీయాలు.. తర్వాత అందరినీ కలుపుకుని ముందుకెళ్తాం
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యం
- జహీరాబాద్ పారిశ్రామికవాడ భూసేకరణలో అన్యాయం జరిగిందని తన దృష్టికి వచ్చింది
- భూములు ఇచ్చిన రైతులకు పరిహారం పెంచాం
- జహీరాబాద్ నిమ్జ్‌లో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ



సంగారెడ్డి

ఎన్నికలప్పుడే రాజకీయాలు అని.. తర్వాత అందరినీ కలుపుకుని ముందుకెళ్తామని అన్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఎన్నిసార్లైనా ప్రధాని మోదీని కలుస్తామని.. తెలంగాణకు అవసరమైన నిధులు తీసుకొస్తామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి అ న్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం జహీరాబాద్ హుగ్గెల్లిలో బసవేశ్వర విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. ఆపై కేంద్రీయ విద్యాలయం ప్రారంభించారు. అనంతరం పస్తాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ - మిగతా3లో




## రెండు రాష్ట్రాల రైతులకు మేలు చేయాలనేదే మా ఉద్దేశం

- వినియోగదారులకు మేలు రకమైన బియ్యం అందుబాటు ధరలో ఉండాలనేదే తమ ఉద్దేశం
- ఏపీలో జూన్ 12 నుంచి పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కింద సన్న బియ్యం
- "ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు ఉండాలి
- ఆస్తులు బదిలీ కావాల్సి ఉంది

## అటెన్షన్‌లో



## ముంబైలో కేసుల పెరుగుదల

- అదే బాటలో తమిళనాడు, గుజరాత్
- దేశంలోని పలు రాష్ట్రాల్లోనూ కరోనా కేసులు నమోదు
- వేగంగా కొన్ని దేశాలలో

# కవిత లేఖ ఉత్తదే

- కవిత లేఖ ఓ డ్రామా.. ఇది ఆ ఇద్దరి పనే!'
- కేసీఆర్ కుటుంబం మరో డ్రామాకు తెరలేపింది
- కేసీఆర్‌కు సలహా ఇచ్చే స్థాయిలో కవిత ఉందా?
- బీజేపీ పై ఎంతసేపు మాట్లాడాలో కవిత డిసైడ్ చేస్తదా?



## భారత్ అంటే ప్రపంచానికి తెలిసేలా చేశాం

- భారత సైన్యాన్ని మెచ్చుకున్న అమిత్ షా..
- ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం, బీఎస్ఎఫ్, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు అద్భుతంగా పనిచేశాయి
- గతంలో పాకిస్థాన్ ఆధ్వర్యంలో జరిగిన దాడులకు ఆయా ప్రభుత్వాలు తగిన సమాధానం ఇవ్వలేదు
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఆపరేషన్ విజయవంతమైంది

# ముంబైలో కేసుల పెరుగుదల

**ముంబై:** కరోనా మహమ్మారి మరోమారు విజృంభిస్తోంది. హాంకాంగ్, సింగపూర్‌తో సహా ఆసియాలోని కొన్ని దేశాలలో కోవిడ్–19 కేసులు వేగంగా పెరుగుతున్నాయి. భారతదేశంలోని పలు రాష్ట్రాల్లోనూ కరోనా కేసులు నమోదువుతున్నాయి. ఈ వివరాలను ఆయా రాష్ట్రాల అధికారులు మీడియాకు వెల్లడించాయి. మునుపటి వేవ్‌లతో పోలిస్తే మొత్తం కేసులు సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ, దేశంలోని ముంబై, చెన్నై, అహ్మదాబాద్‌తో పాటు పలు నగరాలలో కేసుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. మహారాష్ట్ర ఆరోగ్య శాఖ తెలిపిన వివరాల ప్రకారం ప్రస్తుత మే నెలలో ముంబైలో ఇప్పటివరకూ కొత్తగా 95 కేసులు నమోదయ్యాయి. జనవరి నుండి చూసుకుంటే మహారాష్ట్రలో మొత్తంగా 106 కేసులు నమోదయ్యాయి. ఇది గణనీయమైన పెరుగుదల అని నిపుణులు అంటున్నారు. మహారాష్ట్రలో ప్రస్తుతం 16 మంది కోవిడ్ బాధితులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇన్‌ఫెక్షన్ వ్యాపించకుంగా ఉండేందుకు బాధితులను కెమ్ ఆస్పత్రి నుంచి సెవెన్ హిల్స్ ఆసుపత్రికి తరలించారని ది టైమ్స్ ఆఫ్ ఇండియా ఒక రిపోర్టులో వెల్లడించింది.



మరోవైపు ముంబై మహా నగరంలో ఇన్ఫ్లుఎంజా, శ్వాసకోశ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న రోగులకు కోవిడ్–19 పరీక్షలు నిర్వహిస్తున్నారు. కాగా ముందు జాగ్రత్త చర్యగా పూణేకు చెందిన వైద్యాధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. నాయుడు ఆసుపత్రిలో 50 పడకలను ఏర్పాటు చేశారు. అయితే ప్రస్తుతం నగరంలో ప్రభుత్వ ఆసుపత్రులలో కరోనావైరస్ యాక్టివ్ కేసులు లేవు. ఇటీవల 87 ఏళ్ల వృద్ధుడికి పాజిటివ్ వచ్చిందని, అయితే అతను వైద్య చికిత్సతో కోలుకున్నాడని పూణే మున్సిపల్ కార్పొరేషన్ ఆరోగ్య శాఖ అధికారి నీనా బోరాడే తెలిపారు. ఆస్పత్రులలో ప్రస్తుతం ఎటువంటి పరీక్షలు నిర్వహించడం లేదని, కేంద్ర మార్గదర్శకాల కోసం ఎదురు చూస్తున్నట్లు నీనా తెలిపారు.

తాజాగా తమిళనాడు, గుజరాత్, కేరళలో కొత్తగా కోవిడ్–19 కేసులు నమోదయ్యాయి. అలాగే పుదుచ్చేరిలో 12 కొత్త కేసులు నమోదయ్యాయి. చెన్నైలో ఇన్ఫ్లుఎంజాకు కారణమైన జ్వరాలు పెరుగుతున్నాయి. ఇవి కరోనా ఇన్ఫెక్షన్ అనుమానాలను పెంచుతున్నాయి. ప్రస్తుతానికి కర్ణాటకలో 16 యాక్టివ్ కేసులను నిర్ధారించగా, గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో కొత్తగా ఏడు కొత్త కేసులు నమోదయ్యాయి. వీరంతా ఇంటివద్దనే చికిత్స పొందుతున్నారు. వైద్యులు వీరి నుంచి శాంపిల్స్‌ను సేకరించి, ల్యాబ్‌కు పంపించారు. రిపోర్టుల కోసం ఎదురు చూస్తున్నారు.

# అటెన్షన్‌లో కేంద్రమంత్రులు

**న్యూఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీకి వస్తున్నారంటే కేంద్ర మంత్రుల్లో గుండె దడ మొదలవుతుంది. ఆయన ఫైళ్లు పట్టుకుని మరీ వచ్చి రాష్ట్రానికి సంబంధించిన నిధులు, ప్రాజెక్టుల కోసం వస్తారు. అందుకే చంద్రబాబు ఢిల్లీ టూర్ అంటే కేంద్ర మంత్రులు ఆయన ఏ ప్రతిపాదనలు తీసుకు వస్తారోనన్న ఉత్కంఠ వారిలో నెలకొంటుందట. ఏ ముఖ్యమంత్రి కూడా ఢిల్లీకి ఇన్నిసార్లు వచ్చి తమ రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, నిధుల కోసం ప్రయత్నించడం లేదని, కానీ చంద్రబాబు మాత్రం నెలలో రెండు సార్లు ఢిల్లీకి వచ్చి తమను కలసి వినతులను సమర్పించి తమ పనులను సాధించుకు వెళుతున్నారని కేంద్ర మంత్రులే అనుకుం టున్నారట. చంద్రబాబు నాయుడు నేడు ఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. మూడు రోజుల పాటు ఢిల్లీలోనే చంద్రబాబు ఉండనున్నారు. నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీకి బయలుదేరి వెళతారు. రేపు కేంద్ర మంత్రులను చంద్రబాబు కలవనున్నారు.కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో పాటు ఏడుగురు కేంద్ర మంత్రులతో శుక్రవారం భేటీ కానున్నారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, నిధులపై చర్చించనున్నారు. దీంతో చంద్రబాబు వస్తున్నారని, అపాయింట్ మెంట్ కావాలని అడిగిన వెంటనే వారు పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టు వివరాలను తెప్పించుకునే పనిలో ఉన్నారట.ముఖ్యంగా ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ల మద్దతు పైనే ఆధారపడి ఉంది. వీరిద్దరూ మోదీ కంటే ముందు నుంచి రాజకీయాల్లో ఉన్నవారు. రాజకీయ అనుభవం ఉన్న నేతలు మాత్రమే కాకుండా తమకు




అవసరమైన వాటిని పట్టుబట్టి సాధించుకోవడంలో దిట్టలని పేరుపొందారు. ఇద్దరి నేతల అవసరాలు కూడా కేంద్రానికి ఉండటంతో అడిగిన వెంటనే అపాయింట్ మెంట్లు కూడా ఇచ్చేస్తున్నారు. అందులోనూ ఏపీ పరిస్థితి వేరు. అనేక హామీలు ఇచ్చి 2024 లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. రాష్ట్రంలో, కేంద్ర ప్రభుత్వంలో రెండు పార్టీలు కలసి ఉన్నాయి..అయినా ప్రజా సమస్యల పరిష్కారం ఇలా చేయొచ్చుగా సామరస్యంగానే చెప్పి... ఈ నేపథ్యంలో చంద్రబాబు తీసుకు వచ్చే ప్రతిపాదనలతో పాటు నిధుల విషయంలో కూడా చూసీచూడనట్లు వ్యవహరించాల్సి ఉంటుంది. చంద్రబాబు కూడా ఒక పట్టాన వదిలి పెట్టే రకం కాదు. ఆయన గత పర్యటనలో తనకు ఇచ్చిన హామీలను ఇంకా పెండింగ్ లో ఉండటాన్ని కూడా ప్రస్తావించి కేంద్ర మంత్రులను ఇరకాటంలో పడేస్తారు. అంతే కాదు సామరస్యంగా, సానుకూలంగా మాట్లాడుతూనే రాష్ట్ర ప్రయోజనాలకు అవసరమైన ప్రాజెక్టులను, నిధులను తీసుకెళ్లడంలో చంద్రబాబు నేర్పరి అని హస్తినలో టాక్. అందుకే చంద్రబాబు హస్తిన ప్రయాణం అంటే టీడీపీ పార్లమెంటు సభ్యుల హడావిడి అటుంచితే.. కేంద్ర మంత్రులు మాత్రం హై అటెన్షన్ లో ఉండాల్సిందేనట.

# భారత్ అంటే ప్రపంచానికి తెలిసేలా చేశాం

**ఢిల్లీ:** దేశ రాజధానిలో జరిగిన 22వ బీఎస్ఎఫ్ పదవి పురస్కార కార్యక్రమానికి హాజరైన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించారు. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం, బీఎస్ఎఫ్, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు అద్భుతంగా పనిచేశాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఆపరేషన్ విజయవంతమైందన్నారు. గతంలో పాకిస్థాన్ ఆధ్వర్యంలో జరిగిన దాడులకు ఆయా ప్రభుత్వాలు తగిన సమాధానం ఇవ్వలేదని అమిత్ షా విమర్శించారు. కానీ 2014లో నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పరిస్థితి మారిందన్నారు. ఉగ్రవాద దాడులకు గట్టి సమాధానం ఇవ్వడమే కాదు, భారత్ అంటే ప్రపంచానికి తెలిసేలా చేశామన్నారు అమిత్ షా.



### ఉరీ, సర్జికల్ స్ట్రైక్

2014లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ఉరీలో జరిగిన దాడి దేశాన్ని కలచివేసింది. ఈ దాడిలో భారత సైనికులను ఉగ్రవాదులు దారుణంగా హతమార్చారు. దీనికి సమాధానంగా భారత సైన్యం మొదటిసారిగా శత్రు భూభాగంలోకి చొచ్చుకెళ్లి సర్జికల్ స్ట్రైక్ నిర్వహించింది. ఈ ఆపరేషన్ ద్వారా పాకిస్థాన్ ఉగ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేసింది. ఈ సర్జికల్ స్ట్రైక్ ప్రపంచవ్యాప్తంగా భారత సైన్యం శక్తిని చాటిచెప్పింది.

### పుల్వామా ఎయిర్ స్ట్రైక్

ఉరీ దాడి తర్వాత, 2019లో పుల్వామాలో మరో దాడి జరిగింది. ఈ దాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు సమాధానంగా భారత వైమానిక దళం ఎయిర్ స్ట్రైక్ నిర్వహించి, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసింది. ఈ ఆపరేషన్ ద్వారా భారత్.. సాయుధ బలగాల సామర్థ్యాన్ని మరోసారి నిరూపించింది.

### పహల్గామ్ దాడికి, ఆపరేషన్ సిందూర్

ఇటీవల పహల్గామ్‌లో పాకిస్థాన్ ఉగ్రవాదులు అమాయక పర్యాటకులను వారి మతం ఆధారంగా గుర్తించి హతమార్చారు. ఈ దారుణ ఘటనకు సమాధానంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' నిర్వహించింది. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు, ప్రధానమంత్రి మోదీ రాజకీయ దృఢత్వం కలిసి పనిచేశాయి. చివరకు ఈ ఆపరేషన్ విజయవంతంగా పూర్తైంది. ఈ సందర్భంగా ప్రపంచం మొత్తం ఇప్పుడు భారత సైన్యాన్ని ప్రశంసిస్తున్నాయని షా వెల్లడించారు.

### బీఎస్ఎఫ్ పాత్ర

ఈ సందర్భంగా బీఎస్ఎఫ్‌ను అమిత్ షా మెచ్చుకున్నారు. భారతదేశానికి అత్యంత సవాలుతో కూడిన సరిహద్దులైన బంగ్లాదేశ్, పాకిస్థాన్ రక్షణ బాధ్యతను బీఎస్ఎఫ్‌కు అప్పగించినట్లు ప్రస్తావించారు. ఈ క్రమంలో బీఎస్ఎఫ్ ఆ బాధ్యతను అద్భుతంగా నిర్వర్తిస్తోందని అమిత్ షా అన్నారు. మీ సామర్థ్యంతో ఈ సరిహద్దులను గొప్పగా కాపాడారని షా కొనియాడారు. ఈ క్రమంలో ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైన్యం మరోసారి తన శక్తిని నిరూపించిందన్నారు. పహల్గామ్ దాడి తర్వాత, ప్రధానమంత్రి మోదీ తగిన సమాధానం ఇస్తామని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఆ వాగ్దానాన్ని నెరవేర్చినట్లు చెప్పారు. ఈ ఆపరేషన్ ద్వారా భారత సైన్యం ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసి పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఇచ్చిందన్నారు కేంద్రమంత్రి అమిత్ షా.

## కోటాలోనే విద్యార్థులు ఎందుకు చనిపోతున్నారు?



ఇంటర్నెట్ డెస్క్: రాజస్థాన్‌లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. కోటాలోనే ఇవి ఎందుకు చోటుచేసుకుంటున్నాయంటూ ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఈ ఏడాది ఇప్పటికే 14 మంది విద్యార్థులు బలవంతంగా ప్రాణాలు తీసుకోవడాన్ని తీవ్రంగా పరిగణించిన సుప్రీంకోర్టు.. రాష్ట్ర ప్రభుత్వంగా ఏం చేస్తున్నారంటూ నిలదీసింది. కోటా, ఐఐటీ ఖరగ్‌పూర్‌లకు చెందిన ఇద్దరు విద్యార్థుల ఆత్మహత్యల కేసులను విచారించిన జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌ల ధర్మాసనం.. ఎఫ్ఐఆర్ నమోదులో పోలీసుల వైఖరిని తప్పుపట్టింది. ఐఐటీ ఖరగ్‌పూర్‌కు చెందిన విద్యార్థి (22) ఆత్మహత్యకు సంబంధించిన కేసును సుప్రీం విచారించింది. మే 4న హాస్టల్ గదిలో ఉరివేసుకొని మరణించగా.. పోలీసులు మాత్రం మే 8న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కేసు నమోదుకు నాలుగు రోజులు ఆలస్యం ఎందుకు అయ్యిందని సంబంధిత పోలీసు అధికారిని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ కేసులను తేలికగా తీసుకోవద్దని, చాలా తీవ్రత కలిగిన అంశాలని పేర్కొంది. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలకు సంబంధించి మార్చి 24న ఇచ్చిన తీర్పును ప్రస్తావించిన న్యాయస్థానం.. ఇటువంటి కేసుల్లో ఎఫ్ఐఆర్ త్వరగా నమోదుచేయడం ఎంతో ముఖ్యమని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా పోలీసు అధికారి, ఐఐటీ ఖరగ్‌పూర్ తరఫు న్యాయవాది ఇచ్చిన వివరణలపై సుప్రీం ధర్మాసనం అసంతృప్తి వ్యక్తంచేసింది.

**పోక్సో చట్టం కింద దోషిగా తేలిన వ్యక్తికి ఏ శిక్షా వేయని సుప్రీంకోర్టు!**

కోటాలో నీట్‌కు సన్నద్ధమవుతోన్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకోగా.. ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడాన్ని ధర్మాసనం తప్పుపట్టింది. గతంలో న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ధిక్కరిస్తున్నారని, ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయలేదని నిలదీసింది. సంబంధిత పోలీసు అధికారి విధి నిర్వహణలో విఫలమయ్యారని, కోర్టు ఆదేశాలను ఆయన పాటించలేదని పేర్కొంది. దీనిపై జులై 14 సదరు పోలీసు అధికారి హాజరై వివరణ ఇవ్వాలని సమన్లు జారీచేసింది. "రాష్ట్ర ప్రభుత్వంగా ఏం చేస్తున్నారు? కోటాలోనే విద్యార్థులు ఎందుకు ఆత్మహత్య చేసుకుంటున్నారు? ఈ విషయంపై ఎందుకు ఆలోచించడం లేదు? అని రాజస్థాన్ ప్రభుత్వం తరఫు న్యాయవాదిని సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. ఇందుకు న్యాయవాది బదులిస్తూ.. ఆత్మహత్యల కేసులను పరిశీలించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు.

## పాక్ ఆర్థిక వ్యవస్థపై దెబ్బకొట్టేందుకు భారత్ ప్రయత్నాలు

**ఇంటర్నెట్‌డెస్క్:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఆవేదనతో రగిలిపోయిన భారత్.. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్ లోని ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేసింది. ఉగ్ర నాగులకు ఆశ్రయం కల్పిస్తున్న పాక్ పైనా చర్యలకు ఉపక్రమించింది. సింధు నది జలాల ఒప్పందం అమలును తాత్కాలికంగా నిలిపివేసింది. అఖిలపక్ష



సభ్యులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, దాయాది చర్యలను తూర్పారబడుతూ.. దౌత్య మార్గాల్లోనూ ఒత్తిడి తీసుకొస్తోంది. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తే ఎలాంటి చర్యలకైనా వెనకాడబోమని పాకిస్థాన్‌కు పరోక్షంగా హెచ్చరికలు పంపుతోంది. ఈ క్రమంలోనే పాక్ ఆర్థిక మార్గాలను మూసివేసి, ఆ దేశ ఆర్థిక వ్యవస్థపైనా దెబ్బ కొట్టేందుకు భారత్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే దాయాదికి ఆర్థిక సాయం అందించే ప్రపంచ బ్యాంక్, ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎన్ఏటీఎఫ్)లను కలవాలని భారత్ యోచిస్తోంది. ప్రపంచ బ్యాంక్ 2 బిలియన్ డాలర్ల ఆర్థికసాయం చేస్తుందని పాక్ ఎన్నో ఆశలు పెట్టుకుంది. జూన్ నెలలో వరల్డ్ బ్యాంక్ దీనిపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈనేపథ్యంలో పహల్గాం దాడిని ఉటంకిస్తూ.. ప్యాకేజీపై పునరాలోచించాలని ప్రపంచ బ్యాంక్‌కు విజ్ఞప్తి చేసేందుకు భారత్ సిద్ధమవుతోంది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందన్న కారణంతో 2018 జూన్‌లో పాకిస్థాన్‌ను 'గ్రే జాబితా'లో చేర్చారు. దీంతో ప్రపంచ ఆర్థికసంస్థల నుంచి నిధులు మంజూరయ్యేవి కాదు. అయితే, ఉగ్రవాదం అణచివేతకు కృషి చేస్తామని హామీ ఇవ్వడమే కాకుండా.. ఉగ్రవాద సంస్థతో సంబంధం ఉన్న కొందరిని జైళ్లలో పెట్టడంతో.. 2022 అక్టోబర్‌లో పాక్‌ను ఆ జాబితా నుంచి తొలగించారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో పాక్‌ను మళ్లీ గ్రే జాబితాలో చేర్చాలని ఎఫ్ఏటీఎఫ్‌పై భారత్ తీవ్రంగా ఒత్తిడి తీసుకొస్తోంది. ఒకవేళ పాక్‌ను మళ్లీ ఆ జాబితాలో చేరిస్తే.. ప్రపంచ బ్యాంకు నుంచి రావాల్సిన 2 బిలియన్ డాలర్ల ప్యాకేజీ ఆగిపోయే అవకాశం ఉంది. మరోవైపు ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐఎమ్ఎఫ్) సంస్థ పాకిస్థాన్‌కు మే 9న 1 బిలియన్ డాలర్లు (సుమారు రూ.8,500 కోట్లు) ఆర్థికసాయం మంజూరు చేసింది. దీనిపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది.

## మహిళల హక్కుల్లో ప్రసూతి సెలవులు కీలకమైనవి..!

**ఇంటర్నెట్‌డెస్క్:** మహిళలకు ప్రసూతి సెలవులను దేశ అత్యున్నత న్యాయస్థానం మరోసారి సమర్థించింది. వారు మాతృత్వపు లబ్ధి, సంతానం పొందే హక్కుల్లో ఇవి అత్యంత కీలకమైనవని అభివర్ణించింది. ఏ సంస్థ స్త్రీలకు ఉన్న ప్రసూతి సెలవు హక్కును హరించలేదని న్యాయస్థానం వెల్లడించింది. తమిళనాడుకు చెందిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయినికి రెండో వివాహం అనంతరం బిడ్డకు జన్మనిచ్చేందుకు ప్రసూతి సెలవులను నిరాకరించారు. దీంతో ఆమె



అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తన మొదటి వివాహం నుంచి ఇద్దరు బిడ్డలకు జన్మనివ్వడంతో.. తాజాగా మరోసారి ప్రసూతి సెలవులకు నిరాకరించినట్లు వెల్లడించారు. తమిళనాడు రాష్ట్ర నిబంధనల ప్రకారం తొలి ఇద్దరు పిల్లలకు మహిళలు ప్రసూతి లబ్ధిని పొందే అవకాశం ఉంది. తాను రెండో వివాహం చేసుకొన్న అనంతరం ప్రభుత్వ ఉద్యోగంలో చేరినట్లు ఆ ఉపాధ్యాయిని న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. అంతేకాదు.. తన రెండు కాన్పులకు ఎటువంటి ప్రసూతి సెలవులు వాడుకోలేదన్నారు. ఈ సందర్భంగా ఆమె తరఫున వాదిస్తున్న న్యాయవాది కేవీ ముత్తుకుమార్ స్పందిస్తూ.. ఆమె ప్రాథమిక హక్కులను హరించేలా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం ఉందని పేర్కొన్నారు.

# కవిత లేఖ ఉత్తదే



**హైదరాబాద్:** వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్-బీజేపీలు కలిసి పోటీ చేస్తాయనే ఊహాగానాలు తెలంగాణ రాజకీయాలను కాస్త హీటెక్కించాయి. అయితే అది ఎట్టి పరిస్థితుల్లో జరగబోదని ఇరు పార్టీలు తేల్చేశాయి. ఈలోపు రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపుతూ బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు ఆయన కుమార్తె, ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ కలకలం రేపింది. అయితే ఈ లేఖపై కవిత లేఖపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. కేసీఆర్ కుటుంబం మరో డ్రామాకు తెరలేపిం దన్నారు. "కవిత లేఖ ఉత్తదే. కేసీఆర్‌కు సలహా ఇచ్చే స్థాయిలో కవిత ఉందా?. బీజేపీ పై ఎంతసేపు మాట్లాడాలో కవిత డిసైడ్ చేస్తదా?. కేటీఆర్ హరీష్ రావులే ఈ లేఖ తయారు చేయించారు. కవిత పేరుతో బయటకు వదిలారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కలసి పోటీ చేయడం ఖాయం. ఈ లేఖతోనే బీజేపీ, బీఆర్ఎస్ బంధం బయటపడింది. వరంగల్ సభతో బీఆర్ఎస్ పని అయిపోయిందని తేలిపోయింది. అందుకే ఈ డ్రామాలు" అని అన్నారాయన. మరోవైపు.. కేసీఆర్ కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ కీలక నేతలు స్పందించేందుకు నిరాకరించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కవిత లేఖపై స్పందించాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీనియర్ నేత హరీష్‌రావును మీడియా కోరగా.. ఇద్దరూ స్పందించలేదు. ఓ కార్యక్రమానికి హాజరైన కేటీఆర్ మైక్‌ను పక్కకు తోసేయగా.. హరీష్‌రావు మాత్రం కవిత లేఖపై త్వరలో స్పందిస్తామంటూ హడావిడిగా కారెక్కి వెళ్లిపోయారు.

కిందటి నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ ధూం ధాం సభ సక్సెస్ అయ్యిందంటూనే.. అది పార్టీ కార్యకర్తలను ఆకట్టుకోలేకపోయిందంటూ కొన్ని ప్రతికూల పాయింట్లను ఆమె లేఖలో ప్రస్తావించినట్లు నోట్ ఒకటి తెర మీదకు వచ్చింది. పైగా బీజేపీ గురించి తక్కువ మాట్లాడేసరికి ఆ పార్టీతో పొత్తు ఉండబోతుందనే ప్రచారం బలంగా సాగుతోందంటూ అందులో వివరణాత్మకంగా రాసి ఉంది.

కేటీఆర్, హరీ‌ష్‌రావు ఇంటికి వెళ్లి ఈ లేఖ తయారుచేశారు

"బీజేపీపై మీరు రెండు నిమిషాలు మాత్రమే మాట్లాడటంతో భవిష్యత్తులో బీజేపీతో పొత్తు పెట్టుకుంటారనే ఊహాగానాలకు తావు ఇచ్చినట్లు అయింది. బీజేపీతో ఇబ్బంది పడిన నేను కూడా ఇదే అంశాన్ని కోరుకున్నా. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్‌పై నమ్మకం కోల్పోయిన వారు బీజేపీ మనకు ప్రత్యామ్నాయమవుతుందని అనుకుంటున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ చేయకపోవడంతో బీజేపీకి మనం సాయం చేశామనే కోణాన్ని కాంగ్రెస్ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లింది" అయితే ఆ నోట్ ఆమె రాసిందేనా? అనేదానిపై విదేశీ పర్యటన నుంచి తిరిగి వచ్చాకే ఓ స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

**కవిత లేఖపై అనుమానాలు: డీకే అరుణ**

కేసీఆర్‌కు కవిత లేఖ లేఖ రాయాల్సిన అవసరం ఏముందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ ప్రశ్నిస్తున్నారు. అసలు ఆ లేఖ బయటకు ఎలా వచ్చిందని ప్రశ్నిస్తున్నారామె.

# హస్తంలో వార్!

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్‌లో ఇప్పుడు పట్టించుకునే నాథుడే లేడు. నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తల మద్దతు దండిగా ఉన్నా, హైదరాబాద్ కేంద్రంగా జరుగుతున్న రాజకీయాలు జీవన్ రెడ్డికి మంటెక్కిస్తున్నాయి. గత ఎన్నికల్లో తనకు ప్రత్యర్థిగా పోటీ చేసి గెలిచిన బిఆర్ ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్, కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో బి?ఆర్ఎస్ వీడి హైదరా?బాద్‌లో రేవంత్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆ రోజు మొదలు జీవన్ రెడ్డికి కంటిమీద కునుకులేదంటే అతిశయోక్తికాదు. నా ప్రత్యర్థినే , నా అనుమతి లేకుండా కాంగ్రెస్‌లోకి ఎలా చేర్చుకుంటారు. పార్టీ కోసం సర్వం త్యాగం చేసిన తనను కాదని, సంజయ్‌ను అందలం ఎక్కిస్తారా అంటూ జీవన్ రెడ్డి రగిలిపోతున్నారు. అనేక సందర్భాల్లో తన అసంతృప్తిని బహిరంగంగానే బయటపెట్టారు. రేవంత్ నాయకత్వంలో ఏర్పడ్డ ప్రభుత్వంలో సీనియర్లను పట్టించుకోవడంలేదంటూ రగిలిపోతున్నారు. ఇలా జగిత్యాల సిట్టింగ్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మధ్య పచ్చగడ్డి వేయకుండానే భగ్గుమంటోంది. ఆ సెగలు జగిత్యాలను రాజకీయలను మాత్రమేకాదు, ఏకంగా తెలంగాణ అంతటా వ్యాపిస్తున్నాయి. సిఎం రేవంత్ రెడ్డి సైతం జోక్యం చేసుకోవడానికి సాహసం చేయలేనంతలా వివాదం ముదిరిపోయింది.జీవన్ రెడ్డి ఆవేదన రెవంత్ రెడ్డి కోటరీకి పట్టడంలేదని విమర్శలు బలంగా వినిపిస్తున్న నేపథ్యంలో రేవంత్ తీరుపై అసంతృప్తిగా ఉన్న కొందరు మంత్రులు, సీనియర్లు జీవన్ రెడ్డికి మద్దతుగా ఏకమవుతున్నారట. ఇటీవల జీవన్ రెడ్డిని కలసి మంత్రి దామోదర రాజనర్సింహ చేసి వ్యాఖ్యలు ఆసక్తిగా మారాయి. జీవన్ రెడ్డి కాంగ్రెస్‌లో సీనియర్ నాయకుడు, పార్టీ కోసం ఎంతో చేశారు. కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డిని వదులుకోదంటూ మద్దతుగా నిలబడ్డారు. ఇలా రేవంత్ వర్గం మంత్రులు జీవన్ రెడ్డికి అంటి ముట్టనట్లు ఉంటే, సీనియర్లు మాత్రం మేమున్నామంటూ భరోసా ఇస్తున్నారట. ఇలాంటి టైంలో తాను స్పందిస్తే రెండు వర్గాలుగా మారి పరిస్దితి మరింత చేయిదాటుందని భావించిన రేవంత్ రెడ్డి వ్యూహాత్మక మౌనం వహిస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. మొత్తానికి బిఆర్ఎస్ నుంచి వస్తున్నారుగా రారమ్మంటూ సంజయ్ ను కాంగ్రెస్ లోకి ఆహ్వానించి, ప్రతిపక్షానికి షాకిచ్చామనే ఆనందం ఓవైపు, తీరా పార్టీలోకి వచ్చాక జరుగుతున్న అంతర్గత కుమ్ములాటలు , జీవన్ రెడ్డితోపాటు సీనియర్ల నుంచి వస్తున్న విమర్శలు రేవంత్ కి తలనొప్పిగా మారాయట.



## 29 నుంచి దోస్త్ సీట్ల కేటాయింపు

**హైదరాబాద్:** తెలంగాణలో డిగ్రీ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం దోస్త్ - 2025 షెడ్యూల్ విడుదలైన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఫస్ట్ ఫేజ్ రిజిస్ట్రేషన్ల గడువు ముగిసింది. మరోవైపు వెబ్ ఆప్షన్ల గడువు కూడా పూర్తి కానుంది. మరికొన్ని గంటలు మాత్రమే ఉండటంతో? రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు వెంటనే ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని అధికారులు సూచించారు. దోస్త్ ఫస్ట్ ఫేజ్ కు సంబంధించి 87వేలకుపైగా విద్యార్థులు రిజిస్ట్రేషన్లుచేసుకున్నారు. వీరిలో 50 వేలకుపైగా మంది విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఎంచుకున్నారు. మిగిలిపోయిన విద్యార్థులు కూడా ష్ట్రబిబిజూబ://టనీబబి.ఇఱఱ.ఙనీల.తిని వెబ్ సైట్ లోకి వెళ్లి ప్రాసెస్ పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. మే 29వ తేదీన ఫస్ట్ ఫేజ్ సీట్లను కేటాయించనున్నారు. దోస్త్ 2025 ఫస్ట్ ఫేజ్ లో సీట్లు పొందే విద్యార్థులు మే 30వ తేదీ నుంచి ఆయా కాలేజీల్లో రిపోర్టింగ్ చేయాలి. ఈ గడువు జూన్ 6వ తేదీతో ముగుస్తుంది. సీటు పొందిన కాలేజీలో రిపోర్టింగ్ చేయకపోతే? వారి సీటు రద్దు అవుతుంది. మొదటి సెమిస్టర్ తరగతులు జూన్ 30వ తేదీ నుంచి ప్రారంభవుతాయి. దోస్త్ ఫస్ట్ ఫేజ్ లో సీటు పొందే విద్యార్థులు ష్ట్రబిబిజూబ://టనీబబి.ఇఱఱ.ఙనీల.తిని/లివశ్రీఇనీఎవ.టనీ వెబ్ సైట్ నుంచి అలాట్ మెంట్ కాపీని పొందవచ్చు. ఈ కాపీతో పాటు విద్యా అర్హత పత్రాలను సంబంధిత కాలేజీలో సమర్పించి అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. తెలంగాణ దోస్త్ 2025 రెండో విడత కింద మే 30 నుంచి జూన్ 8 వరకు రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. మే 30 నుంచి జూన్ 9 వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. జూన్ 13న సీట్ల కేటాయింపు ఉంటుంది. ఇక మూడో విడత ప్రక్రియ జూన్ 13 నుంచి షురూ అవుతుంది. ఇందుకు జూన్ 19వ తేదీని తుది గడువుగా నిర్ణయించారు. జూన్ 13 నుంచి 19 వరకు వెబ్ ఆప్షన్లు ఎంచుకోవాలి. జూన్ 23న సీట్ల కేటాయింపు ఉంటుంది. ఇంటర్ పూర్తి అయిన విద్యార్థులు డిగ్రీలో ప్రవేశం కోసం దోస్త్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. కాలేజీలను ఎంచుకోవాలి. వారి స్కోర్, రిజర్వేషన్ ఆధారంగా సీట్లను కేటాయిస్తారు. దోస్త్ రిజిస్ట్రేషన్ల ద్వారా తెలంగాణలోని ఉస్మానియా యూనివర్శిటీ, కాకతీయ యూనివర్శిటీ, పాలమూరు, మహాత్మగాంధీ, తెలంగాణ వర్శిటీ,చాకలి ఐలమ్మ, శాతవాహన వర్శిటీల పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలను కల్పిస్తారు.

## గ్రూప్, 2, 3 ఇంటర్వ్యూలకు కమిషన్ కసరత్తు

**హైదరాబాద్ :** తెలంగాణలో ఏప్రిల్ నాటికి ఉద్యోగ నియామకాల ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం భావించినా కోర్టు కేసులతో జాప్యం జరుగుతోంది. ప్రాధాన్యత క్రమంలో గ్రూప్ 1, 2, గ్రూప్ 3 ఉద్యోగాలను భర్తీ చేయాలని భావించినా ఆలస్యమైంది. గ్రూప్ 1 వ్యవహారం కొలిక్కి రావడంతో గ్రూప్2, 3 సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేపడతారు. తెలంగాణ గ్రూప్ 1 నియామక ప్రక్రియ కొలిక్కి వస్తుడంటంతో మిగిలిన ఉద్యోగ నియామకాలను కొలిక్కి తీసుకువచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. గ్రూప్-1 సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిలిపివేయాలంటూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించడం, పిటిషనర్లకు న్యాయస్థానం జరిమానా విధించడంతో గ్రూప్1 సర్టిఫికెట్ వెరిఫికేషన్ తుది తీర్పుకు లోబడి నిర్వహించారు. గ్రూప్1 వ్యవహారంపై కమిషన్ వాదనలతో కోర్టులో న్యాయ వివాదం కొలిక్కి వచ్చిన వెంటనే టీజీపీఎస్సీ మిగిలిన ఉద్యోగ నియామక పరీక్షలకు సంబంధించిన కసరత్తు పూర్తి చేయాలని కమిషన్ భావిస్తోంది. తెలంగాణలో 2,171 గ్రూప్-2, 3 పోస్టుల భర్తీకి కమిషన్ కసరత్తు ప్రారంభించింది,. రాత పరీక్షల్లో జనరల్ ర్యాంకింగ్ ఆధారంగా అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన చేపట్టేందుకు పరిపాలన ప్రక్రియను టీజీపీఎస్సీ ఇప్పటికే పూర్తి చేసింది. ఉద్యోగ నియామకాల్లో రోస్టర్ పాయింట్లు, మొత్తం పోస్టుల సంఖ్య ఆధారంగా 1:11 నిష్ప త్తిలో అభ్యర్థుల జాబితా ప్రకటించనుంది. గ్రూప్2, గ్రూప్ 3 ఉద్యోగ నియామకాల ప్రక్రియ ఇప్పటికే ఆలస్యం కావడంతో వెంటనే చేపట్టడమో, గ్రూప్ 3 పోస్టింగుల ప్రక్రియ పూర్తయ్యాక చేపట్టాలనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. 783 గ్రూప్2 పోస్టుల భర్తీకి గతేడాది డిసెంబరు 15,16 తేదీల్లో రాత పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షలకు ,49,964 మంది హాజరయ్యారు. ఓఎంఆర్ పత్రాల్లో పొరపాట్లు చేయడం, బబ్లింగ్ సరిగా చేయకపోవడం వంటి కారణాలతో 13,315 మంది అభ్యర్థులను కమిషన్ అనర్హులుగా ప్రకటించింది. మరోవైపు గ్రూప్-2 పరీక్షలు పూర్తైన మూడు నెలల్లోపే జనరల్ ర్యాంకు జాబితా టీజీపీఎస్సీ ప్రకటించింది. పరీక్ష రాసిన వారిలో 2,36,649 మందికి వచ్చిన మార్కులతో జనరల్ ర్యాంకింగ్ జాబితాను ఈ ఏడాది మార్చి 11న విడుదల చేశారు?. గ్రూప్-3 రాత పరీక్షల జనరల్ ర్యాంకింగ్ కూడా ఇప్పటికే విడుదలైంది. గ్రూప్ 3లో 1,388 పోస్టుల భర్తీకి 2024 నవంబరు 17, 18 తేదీల్లో నిర్వహించిన రాత పరీక్షలకు 2,67,921 మంది హాజర య్యారు. పరీక్షల్లో నిబంధనలు పాటించని 18,364 మందిని పబ్లిక్ సర్వీస్ కమిషన్ అనర్హులుగా ప్రకటించింది. మిగిలిన 2,49,557 మంది అభ్యర్థులతో మార్చి 14న జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ విడుదలైంది. ఏప్రిల్ నెలాఖరుకు అన్ని నియామకాలు పూర్తి చేయాలని కమిషన్ భావించినా గ్రూప్-1పై న్యాయవివాదాలు రావడంతో గ్రూప్ 2, గ్రూప్ 3 ఉద్యోగాలకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆలస్యమైంది. గ్రూప్-1 నియామక ప్రక్రియ పూర్తి కాకుండా గ్రూప్-2, 3 ఎంపికలు ప్రారంభిస్తే పోస్టుల్లో ఖాళీలు మిగిలిపోతాయని కమిషన్ భావిస్తోంది.

## ఎన్నిసార్లైనా ప్రధానిని కలుస్తా.. నిధులు తెస్తా

-మొదటిపేజీ తరువాయి

సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. జహీరాబాద్ పారిశ్రామికవాడ భూసేకరణలో అన్యాయం జరిగిందని తన దృష్టికి వచ్చిందన్నారు. భూములు ఇచ్చిన రైతులకు పరిహారం పెంచామని.. జహీరాబాద్ నిమ్జ్‌లో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని... నిమ్జ్‌లో భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. మెదక్ జిల్లా పేరు చెబితేనే ఇందిరమ్మ గుర్తొస్తుంది అని ముఖ్యమంత్రి అన్నారు. మెదక్ ప్రజలను కాంగ్రెస్ ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకుంటుందన్నారు. గేట్ వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా జహీరాబాద్ కావాలని కృషి చేశామని తెలిపారు. జహీరాబాద్‌కు అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. నారాయణఖేడ్ అభివృద్ధిపై ప్రత్యేకంగా సమీక్ష చేస్తామన్నారు. భవిష్యత్‌లోనూ మెదక్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.

"పటాన్‌చెరు ప్రాంతం మినీ ఇండియాలాంటిది. ఈ ప్రాంతంలో ఇందిరమ్మ ప్రధానిగా ఉన్నప్పుడే అభివృద్ధి జరిగింది. సింగూరు ప్రాజెక్టును ఎకో టూరిజం కింద తీర్చిదిద్దుతాం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులకు రుణమాఫీ చేయడంతోపాటు రైతు భరోసా అమలు చేశాం. ఐదేళ్లలోపు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తాం. అదానీ, అంబానీలతో పోటీపడి వ్యాపారం చేసేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. ఉమ్మడి మెదక్ జిల్లా ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కేంద్ర సాయం తీసుకుంటాం. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తేనే అభివృద్ధిని సాధించగలం. అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తా. ఎవరేం అనుకున్నా నాకు ఇబ్బంది లేదు. చక్కెర పరిశ్రమ కోసం సహకార సంఘం ఏర్పాటు చేసుకుంటే.. నిమ్జ్‌లో 100 ఎకరాలు కేటాయించడంతోపాటు నిధులు కూడా మంజూరు చేయిస్తా" అని సీఎం అన్నారు.

సింగూరు ప్రాజెక్ట్‌ను ఎకో టూరిజం కింద తీర్చిదిద్దుతామన్నారు. సింగూరును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులను అప్పుల బాధ నుంచి తప్పించామని.. రైతు భరోసా పథకం అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరే అన్నారని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం రూ.5 వేల కోట్లకు పైగా కేటాయించామని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు కంకణం కట్టుకున్నామని స్పష్టం చేశారు.

ఆడబిడ్డను ఆర్థికంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆడబిడ్డ ఆర్థికంగా నిలబడితే కుటుంబాలు బాగుపడతాయని తెలిపారు. ఐదేళ్లలోపు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామన్నారు. 'మీరు అండగా ఉండండి... ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాది' అని వెల్లడించారు. గత ప్రభుత్వ నేత అలిగి ఫామ్‌హౌస్‌లో పడుకున్నారంటూ విమర్శించారు. అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తామన్నారు. ప్రతిపక్ష నేతల అసెంబ్లీకి రావాలని... సలహాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర, కొండా సురేఖ పాల్గొన్నారు.

## రెండు రాష్ట్రాల రైతులకు మేలు చేయాలనేదే మా ఉద్దేశం

**హైదరాబాద్:** ఎర్రమంజిల్‌లోని పౌరసరఫరాలశాఖ భవన్‌లో తెలంగాణ, ఏపీ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నాదెండ్ల మనోహర్ బేటీ అయ్యారు. అనంతరం నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ.. వినియోగదారులకు మేలు రకమైన బియ్యం అందుబాటు ధరలో ఉండాలనేదే తమ ఉద్దేశమని చెప్పారు. ఏపీలో జూన్ 12 నుంచి పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కింద సన్న బియ్యం అందించనున్నట్లు చెప్పారు. "ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు ఉండాలి. ఆస్తులు బదిలీ కావాల్సి ఉంది. 25వేల చ.అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఏపీ సివిల్ సప్లై భవన్‌ను పూర్తిగా తెలంగాణకు అప్పగిస్తున్నాం. తెలంగాణలో టెక్నాలజీలో జరుగుతోన్న మార్పులను మేం అందుకుంటాం. కాకినాడ నుంచి ఫిలిప్పిన్స్‌కు బియ్యం ఎగుమతి చేస్తున్నాం. దానికి అవసరమైన అన్ని సౌకర్యాలపై చర్చించాం. రెండు రాష్ట్రాల రైతులకు మేలు చేయాలనేదే మా ఉద్దేశం"అని మంత్రి నాదెండ్ల తెలిపారు. నాదెండ్ల ఆధ్వర్యంలోనే ఉమ్మడి ఏపీలో తెలంగాణ బిల్లు పాసైందని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గుర్తుచేశారు. ఆ క్రెడిట్ అప్పటి స్పీకర్‌గా ఉన్న నాదెండ్లకే ఇవ్వాలన్నారు. "ఇరు రాష్ట్రాల పౌరసరఫరా విధానాలు, ఉపయోగించే టెక్నాలజీ గురించి చర్చ జరిగింది. అంతర్రాష్ట్రాల మధ్య ధాన్యం అక్రమ రవాణా కట్టడి గురించి మాట్లాడాం. ఆస్తుల బదిలీపై కూడా చర్చించాం. రాష్ట్ర విభజనలో సివిల్ సప్లై బిల్డింగ్‌లో సగం ఏపీకి వెళ్లింది. జూన్ 1 నుంచి భవనం మొత్తం తెలంగాణకు అప్పగించనున్నారు. ఇకపై ఆహార, అనుబంధ శాఖలన్నీ ఈ కార్యాలయంలోనే ఉండనున్నాయి. శాంతి శిఖర అపార్ట్‌మెంట్‌లో 16 ఫ్లాట్స్ ఉన్నాయి. అవి తెలంగాణకే రాబోతున్నాయి."అని మంత్రి ఉత్తమ్ తెలిపారు.

## కవిత వేరు కుంపటేనా

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత? పార్టీ అధినేత కేసీఆర్ కు లేఖ రాశారు. పార్టీలోని పరిస్థితులను ఇందులో ప్రస్తావించారు. కొన్ని పాజిటివ్ అంశాలను పేర్కొంటూనే?. మరికొన్ని లోపాలను సూటిగా ఎత్తి చూపారు. కవిత రాసిన లేఖ బయటికి రావటంతో?. బీఆర్ఎస్ లో అసలేం జరుగుతోందన్న చర్చ హాట్ టాపిక్ గా మారింది. తెలంగాణ రాజకీయాల్లో సంచలన పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన ఓ లేఖ? ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఏకంగా పార్టీ అధినేత, తండ్రి అయిన కేసీఆర్ కే ఈ లేఖను సంధించారు. పార్టీలోని పరిస్థితులను వివరించే ప్రయత్నం చేశారు. కవిత తీరుపై రాజకీయవర్గాల్లోనే కాదు సొంత పార్టీలోనూ చర్చ జరుగుతోంది. పార్టీ పగ్గాల విషయంలోనే ఇదంతా జరుగుతుందా..? అన్న డిస్కషన్ కూడా తెరపైకి వస్తోంది. ఇప్పటివరకు పార్టీలో కేసీఆర్ తర్వాత?. కేటీఆర్, హరీశ్ రావ్ అంతా తామై నడిపిస్తున్నారు. భవిష్యత్తులో వీరిలోనే ఒకరికి పార్టీ పగ్గాలు అప్పగించే అవకాశం లేకపోలేదు. ఈ విషయంలో కవితకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా..? అన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే కవిత కొత్త పార్టీ పెట్టే ఆలోచనలో కూడా ఉన్నారనే ఊహాగానాలు తెరపైకి వస్తున్నాయి. ఈ కోణంలోనే ఆమె? ఇదంతా చేస్తున్నారనే వాదన కూడా వినిపిస్తోంది. ఓవైపు పాజిటివ్ అంశాలను ప్రస్తావిస్తూనే?. మరోవైపు లోపాలను సూటిగా చూపారు. ఇందుకు సంబంధించిన ఓ లేఖ బయటికి రావటంతో?. అసలు బీఆర్ఎస్ లో ఏం జరుగుతోంది?? కుటుంబ విభేధాలు తారాస్థాయికి చేరాయా..? మరేమైనా పరిణామాలు చోటు చేసుకోబోతున్నాయా..? వంటి అంశాలు తెరపైకి వస్తున్నాయి'మై డియర్ డాడీ' అంటూ ఎమ్మెల్సీ కవిత ఆరు పేజీల లేఖ రాసినట్లు తెలుస్తోంది. పాజిటివ్, నెగెటివ్ ఫీడ్ బ్యాక్ అంటూ వివరంగా లేఖ రాశారు. ఎల్కతుర్తి సభ గురించి ఇందులో పలు అంశాలను ప్రస్తావించారు. ఓ రకంగా సభ నిర్వహణ తీరుపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. సభా వేదికపై పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. పార్టీ ఆవిర్భావం నుంచి అండగా నిలిచిన నాయకులు, ధూంధాం కార్యకర్తలు ప్రసంగించి ఉంటే.. అది శ్రేణుల్లో మరింత ఉత్సాహాన్ని నింపి ఉండేదన్నారు. పార్టీ లీడర్స్‌కు యాక్సెస్ ఇవ్వడం లేదంటూ కవిత తన లేఖ ద్వారా కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. బీజేపీపై 2 నిమిషాలే మాట్లాడడంతో అనుమానాలు బలపడుతున్నాయని? బీజేపీ వల్ల తాను కూడా చాలా ఇబ్బందిపడ్డాను అని గుర్తు చేశారు. సభా వేదిక నుంచి బీజేపీని టార్గెట్ చేసి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ చేయకుండా బీజేపీకి మద్దతు ఇచ్చిందనే సందేశాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లిందన ఇది పార్టీకి ప్రతికూలంగా మారిందని కవిత గుర్తు చేశారు. వక్ఫ్ బిల్లుపై మాట్లాడి ఉంటే బాగుండేదని? బీసీలకు 42 శాతం కోటా అంశం విస్మరించినట్లు కవిత తన లేఖలో గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణపై కూడా మాట్లాడలేదని చెప్పారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పార్టీకి నిర్దిష్టమైన కార్యక్రమాలు, మార్గదర్శకాలు అవసరమని అంతా భావించారని కానీవరంగల్ సభలో అలాంటి స్పష్టత కొరవడిందని ప్రస్తావించారు. తెలంగాణ తల్లి విగ్రహం మార్చడం, తెలంగాణ గీతం విషయం వంటి అంశాలను కూడా ఇందులో పేర్కొన్నారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో కవిత ఉన్నారు. ఆమె విదేశాల్లో ఉంటున్న సమయంలో లేఖ బయటికి రావటంతో? బీఆర్ఎస్ పార్టీ నేతలు, శ్రేణులు ఉలికిపాటుకు గురవుతున్నారు.

## సంపాదకీయం

# గ్రీన్‌గ్యాస్‌కు గ్లోబల్ ట్యాక్స్

గ్లోబల్ వార్మింగ్ కట్టడికోసం గ్రీన్‌హౌస్ ఉద్గారాల (హరిత వాయువుల వెల్లువ)పై గ్లోబల్ ట్యాక్స్ విధించడానికి షిప్పింగ్ వనరుగా ఉన్న ప్రధాన దేశాలు అంగీకారం తెలిపాయి. దీని ప్రకారం నౌకలు విడుదల చేసే ప్రతి టన్ను కార్బన్ డైయాక్సైడ్‌పై ఇకనుంచి కనీసం 100 డాలర్ల వంతున పన్ను విధించనున్నాయి. ఆయా దేశాల నౌకలు లక్ష్యాలను చేరలేకపోయినా, ఇంటర్నేషనల్ మారిటైం ఆర్గనైజేషన్ నెట్ జీరో ఫండ్‌కు నిధులు అందించకున్నా 2028 నుంచి ఈ ట్యాక్స్‌ను వసూలు చేయనున్నారు. ఇందుకు సంబంధించి ఏప్రిల్ 11న లండన్‌లో 60కి పైగా దేశాల ప్రతినిధులతో ఇంటర్నేషనల్ మారిటైం ఆర్గనైజేషన్ (ఐఎంఒ) సమావేశం జరిగింది. అయితే అగ్రరాజ్యం అమెరికా మాత్రం దీనికి గైర్హాజరు కావడం గమనార్హం. ఓడల్లో వాడే ఇంధనానికి సైతం ఈ సమావేశం పలు ప్రమాణాలను నిర్దేశించింది. మొత్తం ఉద్గారాల్లో షిప్పింగ్ వాటా 3 శాతమని ఐక్యరాజ్యసమితి గణాంకాలు చెబుతున్నాయి. ఓడల సంఖ్యతోపాటు వాటి పరిమాణం పెరుగుతుండడం, అందుకు అనుగుణంగా ఇంధనవాడకం విపరీతంగా పెరిగిపోతుండటంతో రానున్న రోజుల్లో షిప్పింగ్ ఉద్గారాలు ఇంకా ఎక్కువవుతాయని భావిస్తున్నారు. ఐఎంఒ భేటీలో కుదిరిన ఒప్పందంపై సెక్రటరీ జనరల్ ఆర్సెనియో డొమింగెజ్ హర్షం వెలిబుచ్చారు. వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి షిప్పింగ్ ఆధునికీకరణకు ఎన్నో సంక్లిష్టమైన సవాళ్లను ఎదుర్కొంటూ ఈ బృందం అర్థవంతమైన ఏకాభిప్రాయాన్ని సాధించిందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రపంచ వాణిజ్యానికి సముద్ర నౌకా రవాణా అన్నది వెన్నుముక వంటిది. ఏటా సుమారు 12 బిలియన్ టన్నుల సరకు నౌకలపై రవాణా అవుతుందని యునైటెడ్ నేషన్స్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్ (యుఎన్‌సిటిఎడి) 2023 నివేదిక వెల్లడిస్తోంది. 2022లో సముద్ర వాణిజ్యం 0.4 శాతం తగ్గినా, కంటైనర్ల ద్వారా రవాణా (2024 నుంచి కంటైనర్ల రవాణా ఏటా 3% పెరుగుతోంది) చమురు, గ్యాస్ రవాణా 2022 నుంచి క్రమంగా 6%, 4.6 శాతం పెరుగుతుండడంతో 2028 నాటికి మొత్తం సముద్ర వాణిజ్యం 2.1% నుంచి 2.2% వరకు పెరుగుతుందని అంచనా. ఈ విధమైన పెరుగుదల ఇంధన వాడకానికి మరింత ఆజ్యం పోస్తుంది. గత దశాబ్దకాలంగా షిప్పింగ్ ఉద్గారాలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఏటా విడుదలయ్యే ఒక బిలియన్ మెట్రిక్ టన్నుల కార్బన్‌డైయాక్సైడ్ ఉద్గారాలు, 3% గ్లోబల్ గ్రీన్‌హౌస్ గ్యాస్‌తో సమానం. భారీ నౌకలు ప్రతి ట్రిప్పుకు ఎక్కువ సరకును రవాణా చేస్తుంటాయి. భారీ మొత్తంలో ఇంధనాన్ని మండిస్తుంటాయి. పనామా, లిబేరియా, మార్షల్ దీవుల్లో ఇదే పరిస్థితి. ప్రపంచం మొత్తం మీద రవాణా అయ్యే టన్నుల సరకుల్లో మూడోవంతు ఈ రేవుల ద్వారానే జరుగుతుంది. అంతే సమానంగా ఉద్గారాలు విడుదల అవుతుంటాయి. ఇంటర్నేషనల్ మారటైమ్ ఆర్గనైజేషన్ (ఐఎంఒ) 2023 సవరించిన గ్రీన్‌హౌస్ గ్యాస్ (జిహెచ్‌జి)వ్యూహం (స్ట్రాటెజీ) ఆశించే లక్ష్యాలను నిర్దేశించింది. 2008 నాటి ఉద్గారాలస్థాయిలను ప్రామాణికంగా తీసుకుని 2030 నాటికి 20% నుంచి 30% వరకు ఉద్గారాలు తగ్గించాలని, 2050 నాటికి జీరో స్థాయికి చేరుకోవాలని నిర్దేశించింది. అయినప్పటికీ, ఎలాంటి చొరవ తీసుకోకుంటే ఉద్గారాలు మరింత ఎక్కువగా పెరుగుతాయని అంచనా వేశారు. యునైటెడ్ నేషన్స్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్ గుర్తించడం బట్టి భౌగోళిక రాజకీయ మార్పులు, ఉక్రెయిన్ యుద్ధం వంటి పరిణామాలు, మళ్లీ చమురు, ఆహార ధాన్యాల నౌకల రవాణా టన్నుల భారం కన్నా మరింత దూరం సాగేలా చేస్తున్నాయి. 2023లో చమురు రవాణా దూరంతోపాటు సుదీర్ఘకాలం సాగింది. ఐఎంఒ మెరైన్ ఎన్విరాన్‌మెంట్ కమిటీ నిర్ణయించిన గ్లోబల్ కార్బన్ టాక్స్ మేరకు ఆయా లక్ష్యాల నౌకలు నెట్ జీరో నిధులను అందించడం కానీ, లేదా ఉద్గారాల నియంత్రణ కానీ చేయలేకపోతున్నాయని వ్యాఖ్యానించింది. ఇది వాడుతున్న ఇంధన ప్రమాణాల బట్టి ఆధారపడి ఉంది. ఉద్గారాలను పూర్తిగా, లేదా కొంత స్థాయివరకు తగ్గించడానికి దోహదపడే హైడ్రోజన్, మెథనాల్, అమెనియా వంటి వాటిని ప్రోత్సహించడం అవసరం. ప్రకృతికి విరుద్ధమైన మానవ కార్యకలాపాల వల్ల భూమి వేడెక్కిపోతూనే ఉంది. 1850లో భూ ఉష్ణోగ్రతను నమోదు చేయడం మొదలైనప్పటి నుంచి అత్యుష్ణ సంవత్సరంగా 2023 రికార్డు సృష్టించగా, వెంటనే 2024 ఆ రికార్డును బద్దలు కొట్టింది. ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంఒ) గత జనవరిలో ఈమేరకు ఓ నివేదిక విడుదల చేసింది. అసలు గడచిన పదేళ్లు భూమిపై గత 125000 ఏళ్లలోనే అత్యుష్ణ సంవత్సరాలని ఐరోపా, బ్రిటన్, జపాన్ దేశాల వాతావరణ సంస్థలు నిర్ధారించాయి. బొగ్గు, చమురు ఆధారిత పారిశ్రామిక విప్లవం వచ్చినప్పటి నుంచి భూ ఉష్ణోగ్రత పెరుగుతూ వస్తోంది. ఈ పెరుగుదల 1.5 సెల్సియస్ డిగ్రీలకు (2.7 ఫారన్ హీట్) మించకుండా చూడాలని 2015లో పారిస్ వాతావరణ సభ తీర్మానించింది. కానీ ఈ ఏడాది భూ ఉష్ణోగ్రత ఆ పరిమితిని మించి 1.6 సెల్సియస్ డిగ్రీలకు పెరిగిందని ఐరోపా కమిషన్‌కు చెందిన కొపెర్నికస్ వాతావరణ విభాగం తెలిపింది. జపాన్ ఈ పెరుగుదలను 1.57 డిగ్రీలుగా, బ్రిటన్ 1.53 డిగ్రీలుగా లెక్కగట్టాయి. వాతావరణ మార్పుల వల్ల వరదలు, తుపానులు, అనావృష్టి తలెత్తి గత ఏడాది ప్రపంచ వ్యాప్తంగా 14,000 కోట్ల డాలర్ల నష్టం జరిగింది. శిలాజ ఇంధనాలైన బొగ్గు, చమురు, సహజ వాయువులను మండించడం వల్లనే వాతావరణంలో కర్బనం పెరిగి ఉష్ణోగ్రతను పెంచుతోంది. పారిశ్రామిక విప్లవంనుంచి సంపన్న ఐరోపా, అమెరికా ఖండ దేశాలు శిలాజ ఇంధనాలను మండించడం ద్వారా ప్రపంచానికి 170 లక్షల కోట్ల డాలర్ల నష్టం కలిగించాయి. ఈ నష్టాలను అధిగమించడానికి వర్ధమాన దేశాలకు లక్షల కోట్ల డాలర్ల సహాయం చేయాల్సిన సంపన్న దేశాలు కేవలం 30,000 కోట్ల డాలర్లను అదీ 2035 కల్లా విదిలిస్తామని ప్రతిపాదించాయి. భూగోళం వేడెక్కడ మనేది కఠోరమైన వాస్తవమని డబ్ల్యుఎంఒ తాజా నివేదిక మరోసారి రుజువు చేస్తోందని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ వ్యాఖ్యానించారు. భూతాపం పెరగడం మాతాశిశు ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తోంది. వేడి ఎక్కువగా ఉండే రోజుల సంఖ్య పెరుగుతున్నందున నెలలు నిండక ముందే శిశు జననాలు సంభవిస్తున్నాయి. తల్లులకు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. 202024 మధ్య కాలంలో 247 దేశాలు, 940 నగరాల్లో అధిక వేడిరోజులు రెట్టింపు అయ్యాయని తేల్చారు. గడిచిన అయిదేళ్లలో భారత్‌లో గర్భిణులకు ప్రమాదకరమైన రీతిలో జాతీయ స్థాయిలో ఏటా సగటున ఆరు అదనపు అత్యుష్ణ రోజులు నమోదైనట్టు నివేదికలు చెబుతున్నాయి.

# రాజీలేని పోరాట యోధుడు

తెలంగాణ ప్రాంతం దశాబ్దాల కాలం నుండి ఉద్యమాలకు ఆలవాలం. నిరంకుశ వాదంపై అలుపెరుగని పోరాటం చేసిన కార్యస్థలం. నిజాం రాచరిక పాలన సాగుతున్న ఆ రోజుల్లో ప్రజలు బానిసలుగా బతికేవారు. నరకం చూసేవారు. ఖాసీం రజ్వీ అనుచరుల అకృత్యాలకు అడ్డూ అదుపూ లేకుండా ప్రజల ధన, మాన ప్రాణాలకు రక్షణ కరువైన దుస్థితి. తెలంగాణ పల్లెల్లో ఒకవైపు భూస్వాములు, రజాకార్ల ఆకృత్యాలపై సాయుధ దళాలు దాడులకు దిగుతుంటే.. మరోవైపు సింగరేణి బొగ్గు గనుల్లో నెలకొన్న దుర్భర పరిస్థితులు కార్మికుల్లో చైతన్యాన్ని కలిగించాయి. ఈ ప్రాంతంలోని దేవులపల్లి శేషగిరి రావు అనే వ్యక్తి ఇల్లందు, కొత్తగూడెం కేంద్రాలుగా బొగ్గు గని కార్మికుల్లో పోరాట చైతన్యాన్ని నింపారు. నిజాం కాలంలోనే కార్మికులను రహస్యంగా సంఘటిత పరిచి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ను స్థాపించారు. భూస్వాములు, పోలీసుల దాడులను తిప్పికొట్టేందుకు శేషగిరిరావు సాయుధ దళానికి నాయకత్వం వహించారు. సాయుధ దళంతో భద్రాచలం ఏరియాలోని నెల్లిపాక అడవుల మీదుగా మణుగూరు వెళ్తున్న క్రమంలో జరిగిన ఎదురుకాల్పుల్లో శేషగిరి దళం నామ రూపాలు లేకుండా పోయింది. ఉద్యమ కారుడు శేషగిరిరావు కాల్చి చంప బడినపుడు శేషగిరి రావు పేరులోని గిరిని తన పేరు ముందుంచుకుని నల్లమల ప్రసాద్, నల్లమల గిరిప్రసాద్‌గా మారి గిరి దళాన్ని మ్నుందుకు నడిపాడు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం పల్లెలకు పరిమితం కాలేదు. బొగ్గు గనుల్లో దుర్భర జీవితాలు అనుభవిస్తున్న కార్మికులు కూడా ఉద్యమంలో పాల్గొన్నారు. ముఖ్యంగా నిజాంకు ముఖ్య అనుచరుడిగా ఉన్న ఖాసీం రజ్వీ అనుచరుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మడిమ తిప్పని పోరాటాలు కొనసాగించారు. గార్ల, బయ్యారం, ఇల్లందు ప్రాంతాల్లో నిజాంకు వ్యతిరేకంగా ఉద్యమాలు జరిగాయి. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఈ ప్రాంతం మధిర నియోజకవర్గం పరిధిలోకి వచ్చేది. అప్పట్లో మధిర వరంగల్ జిల్లాలో భాగస్వామ్యంగా ఉండేది. మధిర నియోజకవర్గం లోని ప్రతి ఊరు ఆనాటి



నిజాం కు వ్యతిరేకంగా పోరాడింది. ప్రధానంగా ఆంధ్ర ప్రాంతంలో బ్రిటిష్ ప్రభుత్వం ఉండడంతో అక్కడి పోరాట ప్రభావం మధిరపై కనిపించేది. ఫలితంగా కమ్యూనిస్టులు ఇక్కడ ఆంధ్ర మహాసభ పేరుతో పెద్ద ఎత్తున ఉద్యమాలు నడిపారు. మధిర లోని అల్లినగరంలో ప్రారంభమైన ఉద్యమం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాంది అని చరిత్రకారుల భావన. కమ్యూనిస్టు పార్టీ నేతలు నల్లమల గిరిప్రసాద్, బొమ్మకంటి సూర్యనారాయణ, మల్లు స్వరాజ్యం ఆధ్వర్యంలో ఆనాడు క్యాంపులు నిర్వహించారు. అలా ఆనాటి ప్రజా ఉద్యమాలతో విడదీయ జాలని సంబంధం, అనుబంధం కలిగి ఉన్నాడు నల్లమల గిరి ప్రసాద్. ఖమ్మం శాసనసభ్యులుగా, రాజ్యసభ సభ్యులుగా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా, స్వాతంత్ర్య సమరయోధుల స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ గా, విశాలాంధ్ర విజ్ఞాన సమితి అధ్యక్షుడిగా, భారత కమ్యూనిస్టు పార్టీ అఖిల భారత డిప్యూటీ జనరల్ సెక్రటరీగా, తెలంగాణ సాయుధ పోరాట యోధునిగా పేరెన్నిక గన్న భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం మచ్చలేని మహా నాయకుడు నల్లమల గిరిప్రసాద్. ఖమ్మం జిల్లా, మధిర మండలం, తొండల గోపవరం గ్రామంలో ఏప్రిల్ 6, 1931లో నల్లమల ప్రసాద్ జన్మించాడు. మద్రాస్ కళాశాలలో చదివే సమయంలో ఆంధ్రా మహాసభ కార్యకలాపాల పట్ల ఆకర్శితులయ్యాడు. 1947లో చదువుకు స్వస్తిచెప్పి ఆంధ్రా మహాసభలో, తర్వాత కమ్యూనిస్టుపార్టీలో చేరాడు. నిజాం రాక్షస రజాకారుల మూకలు గ్రామాలపై పడి బీభత్సకాండ జరుపుతుండగా ప్రజలు తిరబడి సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో తుపాకి చేతబట్టి సాయుధుడయ్యాడు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకుడు శేషగిరిరావును కాల్చి చంప బడినపుడు "శేషగిరి రావు" పేరులోని "గిరి"ని తన పేరు ముందుంచుకుని నల్లమల ప్రసాద్, నల్లమల గిరిప్రసాద్‌గా మారి గిరి దళాన్ని నడిపాడు. సాయుధ పోరాటం అనంతరం ఐదు సంవత్సరాల అజ్ఞాత జీవితం గడిపాడు. 1953లో అప్పటి ప్రభుత్వం గిరిప్రసాద్‌పై అనేక కేసులు నమోదుచేసి జైలుకు పంపగా, ఆ కేసులలో ఏదీ రుజువు కాలేదు. గిరి ప్రసాద్ 1953లో ఉద్యమ కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శిగా ఎన్నికై 11 సంవత్సరాల పాటు కొన సాగాడు. 1962లో ఖమ్మం నుండి శాసన సభ్యునిగా ఎన్నికయ్యాడు. కమ్యూనిస్టు పార్టీ చీలిక సమయంలో సిపిఐ బలమైన రాజకీయ శక్తిగా ఎదిగేందుకు విశేష కృషి చేశాడు. 1978లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికై 1991 వరకు పని చేశాడు. విశాలాంధ్ర విజ్ఞాన సమితి అధ్యక్షునిగా, 1992నుంచి రాజ్యసభ సభ్యుడుగా పనిచేశాడు. 1992లో సి.పి.ఐ. జాతీయ కార్యదర్శిగా, 1996లో ఉప ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. స్వాతంత్ర్య సమరయోధుల స్క్రీనింగ్‌కమిటీ చైర్మన్‌గా పనిచేశాడు. కమ్యూనిస్టు సిద్ధాంతాలకు జీవితాంతం కట్టుబడిన నల్లమల గిరిప్రసాద్ 1997, మే 24 న ఈ లోకాన్ని వదిలి వెళ్ళాడు.

# అలంకారప్రాయంగా కామన్వెల్త్

కామన్వెల్త్ అనేది.. ఆయా దేశాలు ఎలాంటి లాంఛనప్రాయమైన కట్టుబాట్లూ లేకుండా.. సుహృద్భావంతో స్నేహపూర్వకంగా చారిత్రక సంబంధాలను కొనసాగిస్తూ కలిసివుండటానికి గల ఒక మార్గం. కామన్వెల్త్... ప్రపంచంలోని మూడో వంతు జనాభా గల దేశాల కూటమి. ఎన్నో మతాలు, జాతులు, భాషలు, సంస్కృతుల వారు ఇందులో భాగంగా ఉన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యం దాని వలస రాజ్యాల స్థాపన ప్రక్రియను ప్రారంభించినప్పుడు, మాజీ బ్రిటిష్ కాలనీల నుండి స్వతంత్ర రాష్ట్రాల ఏర్పాటుకు, గతంలో సామ్రాజ్యంలో భాగమైన దేశాల సంస్థ యొక్క అవసరం ఏర్పడింది. కామన్వెల్త్ దినోత్సవాన్ని అంతకు ముందు 'ఎంపైర్ డే' అని పిలిచేవారు. అప్పటి రాయల్ కామన్వెల్త్ సొసైటి అయిన రాయల్ కలోనియల్ ఇన్స్టిట్యూట్ కెనడియన్ శాఖ 'ఎంపైర్ డే 'జరపాలన్న సూచన చేసింది. ఈ ప్రతిపాధనను 1898 లో కెనడియన్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ సమావేశంలో ప్రవేశ పెట్టగా ఏకగ్రీవంగా అమోదించారు. అలా 'ఎంపైర్ డే ' ఓ జాతీయ కార్యక్రమమైనది. 1884లో, లార్డ్ రోజ్‌బెరీ అనే బ్రిటిష్ రాజకీయ నాయకుడు మారుతున్న బ్రిటిష్ సామ్రాజ్యాన్ని "కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్" గా అభివర్ణించాడు. ఇరవయ్యో శతాబ్దం ఆరంభంలో బ్రిటిష్ వలస పాలనలోని పలు దేశాలు స్వాతంత్ర్యం పొందటం ప్రారంభమైంది. ఆ క్రమంలో ఆయా దేశాలకు బ్రిటన్‌కు మధ్య.. ఆయా దేశాల మధ్య సంబంధాలు ఎలా ఉండాలనేందుకు ఒక రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థ అవసరమైంది. 1916 మే 24 వ తేదీన యునైటెడ్ కింగ్డమ్ లో తొలిసారిగా 'ఎంపైర్ డే' ను దేశవ్యాప్తంగా జరుపుకున్నారు . 70 వేల స్కూళ్ళు , స్టాక్ ఎక్స్ఛేంజ్ వంటి సంస్థలు జెండా వందనం చేసి జాతీయ గీతంను ఆలపించారు. 1921 జనవరిలో 'ఎంపైర్ డే ' ఉద్యమాన్ని వీలైనంతగా ముందుకు తీసుకువెళ్ళాలని భావించిన ' మీథ్ రాయల్ కలోనియల్ ఇన్స్టిట్యూట్ ను లాంచనంగా అహ్వానించారు. ఇన్స్టిట్యూట్ సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటీ, మీథ్ బృందము కలిసి ఉద్యమ కార్యక్రమాలను రూపొందించారు. 1927 నుండి 1929 వరకు ఉద్యమ తొలి అద్యక్షుడుగా మీథ్ కొనసాగాడు. 1901 లో మరణించిన క్వీన్ విక్టోరియా జన్మదినం అయిన మే 24 వ తేదీన ఏటా 'ఎంపైర్ డే' నిర్వహించాలని నిర్ణయించారు. అలా 1931లో 'బ్రిటిష్ కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్' ఏర్పడింది. 1931 లో, యునైటెడ్ కింగ్‌డమ్, కెనడా, ఐరిష్ ఫ్రీ స్టేట్, న్యూఫౌండ్లాండ్, యూనియన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికాతో... ఐదు ప్రారంభ సభ్యులతో బ్రిటిష్ కామన్వెల్త్ నేషన్స్ వెస్ట్ మినిస్టర్ శాసనం క్రింద స్థాపించ బడింది. 1931లో 'బ్రిటిష్ కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్' ఏర్పడగా, . 1949లో ఆ పేరు నుండి 'బ్రిటిష్' పదాన్ని తొలగించారు. ఆ కూటమిలో చేరటమనేది ఆయా దేశాల ఇష్టాయిష్టాల మేరకే జరుగుతుంది. అలా 53 దేశాలు ఇందులో సభ్యులుగా చేరాయి. చివరిగా చేరిన మొజాంబిక్,



రువాండాలకు బ్రిటిష్ వలసరాజ్యంతో ఎలాంటి సంబంధం లేదు. బ్రిటిష్ వలస పాలన నుంచి విముక్తమైన దేశాల కూటమిగా అది మారింది. ఆధునిక కామన్వెల్త్ కూటమి మొదట ఆస్ట్రేలియా, కెనడా, భారత్, న్యూజిలాండ్, పాకిస్తాన్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, యూకేలు సభ్య దేశాలుగా స్వతంత్ర దేశాల 'ఫ్రీ అసోసియేషన్' పేరుతో అది ఏర్పడింది. ఆ తరవాత అది 'కామన్వెల్త్ నేషన్స్'గా రూపాంతరం చెందింది. కామన్వెల్త్ కూటమిలో భాగమైన అత్యధిక దేశాలు బ్రిటిష్ సామ్రాజ్య పాలనతో ఏదో విధంగా సంబంధం ఉన్నవే. రవాండా, మొజాంబిక్ లాంటి దేశాలు మాత్రమే వాటికి అతీతం. రవాండా 2009లో, మొజాంబిక్ 1995లో కామన్వెల్త్ దేశాల కూటమిలో భాగమయ్యాయి. అవి గతంలో బ్రిటిష్ పాలనలో లేవు. ప్రపంచ దేశాలన్నింటి విస్తీర్ణంలో పావు భాగాన్ని కామన్వెల్త్ దేశాలే ఆక్రమిస్తున్నాయి. విస్తీర్ణం పరంగా కెనడా కామన్వెల్త్ కూటమిలో తొలిస్థానంలో, ప్రపంచంలో రెండో స్థానంలో ఉంది. ఆస్ట్రేలియా, భారత్‌లు కూడా విస్తీర్ణం పరంగా చాలా పెద్దవి. సమోవా, టువాలు, ఆంటిగ్వా లాంటి చిన్న దేశాలు కూడా కూటమిలో భాగంగా ఉన్నాయి. ప్రస్తుతం ప్రపంచ జనాభా దాదాపు 8.2 బిలియన్ ప్రజలు ఉన్నారు. 2024లో, ఐక్యరాజ్యసమితి అంచనా ప్రకారం ఇది 8.1 బిలియన్లకు చేరుకుందని పేర్కొంది, ప్రపంచ జానాభాలో మూడో వంతు ప్రజలు కామన్వెల్త్ కూటమిలో భాగమైన 53 దేశాల్లోనే జీవిస్తున్నారు. ఈ దేశాల్లో ఎక్కువమంది 30 ఏళ్ల లోపువారే. ఈ కూటమిలో జనాభా పరంగా భారతే అతిపెద్ద దేశం. మొత్తం కామన్వెల్త్ కూటమి దేశాల జనాభాలో సగం భారత్‌లోనే ఉంది. కూటమిలోని 31 దేశాల జనాభా 16 లక్షల కంటే తక్కువే. 2012 దాకా కామన్వెల్త్ కూటమికి ఎలాంటి రాజ్యాంగం లేదు. ఆ తరవాతే ప్రజాస్వామ్యం, లింగ సమానత్వం, శాంతి, భద్రత లాంటి 16 విలువలకు సభ్య దేశాలు కట్టుబడి ఉండాలని తీర్మానించుకున్నాయి. కామన్వెల్త్ సెక్రటేరియట్ లండన్‌లో ఉంది. విద్యా రంగం నుంచి పట్టణ ప్రణాళిక వరకూ అనేక రంగాల్లో కామన్వెల్త్ సంస్థలు కృషి చేస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో ఆయా దేశాల్లో ఎన్నికలు సక్రమంగా జరిగేలా చూసేందుకు పరిశీలకులు కూడా హాజరవుతుంటారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో ఇతర దేశాల మీద ఆ కూటమి చూపే ప్రభావం ఏదీ లేదనే చర్చ ఉంది. సభ్య దేశాల మధ్య వాణిజ్య సంబంధాల కోసం కామన్వెల్త్ చేస్తున్నదేమీ లేదు. ఇందుకోసం అన్ని దేశాలూ ఏదో ఒక ప్రాంతీయ కూటమి లోనో అంతర్జాతీయ కూటమి లోనో భాగస్వాములుగా ఉన్నాయి. కామన్వెల్త్ అనేది రెండేళ్ల కోసారి కామన్వెల్త్ దేశాల రాజకీయ అధినేతల సమావేశం, నాలుగేళ్లకోసారి కొన్ని పతకాల కోసం క్రీడలను నిర్వహించే అలంకార ప్రాయమైన సంస్థగా మిగిలిపోతున్నదనే విమర్శలు కూడా లేక పోలేదు

# దైవిక పాత్రలకు జీవంపోసిన నటుడు

టి.ఎస్. విజయ చందర్ తెలుగు నాటక, సినిమా, టెలివిజన్ రంగాల్లో విశిష్టతను సంపాదించుకున్న గొప్ప కళాకారుడు. నటుడు, దర్శకుడు, నిర్మాతగా ఆయన ప్రస్థానం ప్రతి దశలోను విలక్షణతను చాటింది. 1939 మే 24న ఆంధ్ర ప్రదేశ్‌లో జన్మించిన ఆయన, చిన్ననాటి నుంచే కళలకు ఆసక్తితో ఎదిగారు. కుటుంబ నేపథ్యం కూడా ఆయనకు స్ఫూర్తి దాయకమే. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు ఈయనకు తాత అవుతారు. విజయచందర్ తల్లి పుష్పావతి, ప్రకాశం పంతులు కూతురు. తండ్రి తెలిదేవర వెంకట్రావు హెూమియోపతి వైద్యుడు. బ్యాడ్మింటన్ ఛాంపియన్ కూడా. అంతేగాక ప్రసిద్ధ గాయని టంగుటూరి సూర్యకుమారి కూడా ఆయనకు సమీప బంధువు. విజయచందర్ సినీ రంగంలోకి అడుగుపెట్టిన చిత్రం 'సుడి గుండాలు (1967), అదే సంవత్సరానికి ఉత్తమ తెలుగు ఫీచర్ ఫిల్మ్‌గా జాతీయ అవార్డు అందుకుంది. నటుడిగా మాత్రమే కాక, ఒక ఆలోచనాత్మక కళాకారుడిగా ఆయన చూపిన ప్రావీణ్యం తర్వాతి చిత్రాలలో స్పష్టంగా కనపడింది. 1978లో నిర్మించిన 'కరుణా మయుడు' చిత్రం ద్వారా ఆయనను తెలుగు ప్రేక్షకులు పూర్తిగా గుర్తించారు. యేసు క్రీస్తు పాత్రలో ఆయన హృద్య నటన, ఆత్మీయమైన భాష్యం ప్రేక్షకులను ఆధ్యాత్మికంగా ప్రభావితం చేసింది. ఈ చిత్రాన్ని ఆయన నిర్మాతగా నిర్మించారు. అది తెలుగుతోపాటు తమిళం, మలయాళంలో కూడా విడుదలై విజయవంతమైంది. ఆయన ప్రతిభను, పూర్వీకుల జీవితాల రూపకల్పన లో మనం గమనించ వచ్చు. 1982లో విడుదలైన 'ఆంధ్ర కేసరి' చిత్రంలో ఆయన టంగుటూరి ప్రకాశం పంతులు పాత్రను పోషించడం మామూలు విషయం కాదు. ఆ పాత్రకు ఆయన కలిగిన వ్యక్తిగత అనుబంధం, పరిశోధనాత్మకత, నటనలోని గంభీరత చిత్రాన్ని చారిత్రకంగా నిలిపాయి. ఈ చిత్రానికి రచయిత, దర్శకుడు, నిర్మాతగా కూడా ఆయన సేవలు అందించారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో రూపొందిన ఈ చిత్రం ప్రత్యేక జ్యూరీ పురస్కారం అందుకుంది. 1986లో వచ్చిన 'శ్రీ షిర్డీ సాయిబాబా మహత్యం' చిత్రంలో ఆయన పోషించిన సాయిబాబా పాత్ర అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో ప్రదర్శించబడిన స్థాయికి చేరింది. ఆయన నటన భక్తిని రేకెత్తించేలా ఉండి, ప్రేక్షకులను ఆధ్యాత్మిక భావనల్లో తేలి యాడించింది. ఆయనకు "దైవిక పాత్రల పోషణలో నిపుణుడు" అనే పేరు ఈ చిత్రాల వల్లే వచ్చినదని చెప్పవచ్చు.

# సింగరేణి ప్రాంతంలో అందరినీ పట్టభద్రులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం.

**సింగరేణి తో.. అంబేద్కర్ యూనివర్సిటీ చర్చలు**
**సింగరేణి ప్రాంతంలో అందరినీ పట్టభద్రులుగా తీర్చిదిద్దటమే లక్ష్యం**
**సింగరేణితో అంబేద్కర్ యూనివర్సిటీ చర్చలు**
**త్వరలో పూర్తి కార్యాచరణతో ఎం ఓ యు**
**అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణి,**
**సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్**

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మే 23:**సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు,సమీప గ్రామాలకు చెందిన అందరికీ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా విద్యా అవకాశాలు అందిస్తూ అందరినీ విద్యలో పట్టభద్రులుగా తీర్చిదిద్దడానికి బృహత్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణి,సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచనపై కార్మికులను,వారి కుటుంబ సభ్యులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు ఉన్న అవకాశాలపై శుక్రవారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో చర్చించారు.సింగరేణి ఆధ్వర్యంలో.. అంబేద్కర్ యూనివర్సిటీ వారి నిర్వహణలో పెద్ద ఎత్తున విద్యా బోధనకు గల అవకాశాలపై చర్చించారు.త్వరలోనే సమగ్ర ప్రణాళిక రూపొందించి, అంబేద్కర్ యూనివర్సిటీతో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు వారు తెలిపారు.

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ... సింగరేణి సంస్థ అనేక కార్మిక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ మంచి పేరు సాధించిందని కార్మికులు,సమీప గ్రామాల ప్రజల విద్యాభివృద్ధికి తోడ్పడితే అది అన్నిటికన్నా పెద్ద సంక్షేమ కార్యక్రమం అవుతుందన్నారు. సింగరేణి వ్యాప్తంగా బోధనకు అనుకూలమైన భవనాలను కేటాయిస్తే ఓపెన్ యూనివర్సిటీ ద్వారా స్టడీ సెంటర్లను ఏర్పాటు చేయడానికి సంసిద్ధంగా ఉన్నామన్నారు. సింగరేణి వ్యాప్తంగా అందరినీ గ్రాడ్యుయేట్లుగా మార్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. ప్రాజెక్టు ప్రభావిత, నిర్వాసిత ప్రజలకు ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీలు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ వంటి కోర్సులు చదివేందుకు సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఆర్థిక సహాయం అందించవచ్చన్నారు. సింగరేణి ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ మాట్లాడుతూ... సింగరేణి కార్మికుల్లో కొందరు ఉన్నత విద్యార్హతలు కలిగి ఉన్నప్పటికీ, ఎక్కువమంది హైస్కూల్, ఇంటర్మీడియట్ వరకు మాత్రమే చదివి ఉన్నారని,పై చదువులు చదవాలన్న ఆసక్తి ఉన్నప్పటికీ అవకాశాలు లేక బాధ పడుతున్నారని, అటువంటి వారి కోసం అంబేద్కర్ యూనివర్సిటీ ద్వారా.. సింగరేణి వ్యాప్తంగా స్టడీ సెంటర్లను ఏర్పాటు చేసి,పై చదువులకు అవకాశం కల్పించాలనే ఉద్దేశం సింగరేణి సంస్థకు ఉందని ఛైర్మన్ పేర్కొన్నారు.సింగరేణి సంస్థలో ప్రస్తుతం వివిధ హోదాల్లో పనిచేస్తున్న అధికారులు చాలా మంది ఓపెన్ యూనివర్సిటీ ద్వారా.. పట్టాలను సాధించారని తెలిపారు.




తొలిసారిగా సింగరేణి సంస్థను సందర్శించిన వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణిని ఛైర్మన్ మరియు అధికారులు ఘనంగా సన్మానించారు.ఓపెన్ యూనివర్సిటీ నుండి రిజిస్ట్రార్ డాక్టర్ ఎల్.విజయ కృష్ణ రెడ్డి, డైరెక్టర్ (అకాడెమిక్) ప్రొఫెసర్ పుష్ప ఘంటా చక్రపాణి,డైరెక్టర్ (యూ జీ సీ–డీ ఈ బీ ఎఫైర్స్) ప్రొఫెసర్ పల్లవి కబ్డే,పీ ఆర్ ఓ డాక్టర్ వేణుగోపాల్, సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభాని, జీ.ఎం(హెచ్ ఆర్ డి) రఘుపతి,జీఎం (మార్కెటింగ్)ఎన్.వి రాజశేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# భారత సైన్యానికి మద్దతుగా సింధూర్ ర్యాలీ

**మహమ్మదాబాద్ మండల్ లో తిరంగా ర్యాలీ**

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :** జమ్మూ కాశ్మీర్ లో పహాల్గాం ఉగ్ర దాడి అనంతరం మన భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ నిర్వహించి ఉగ్రవాదులను మట్టుపెట్టిన సందర్భంగా ఆపరేషన్ సింధూర్ భారత సాయుధ దళాల గౌరవ సూచకంగా తిరంగా యాత్ర శుక్రవారం మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు ముస నరసింహ ఆధ్వర్యంలోమండలంలోని జూలపల్లి గ్రామం నుండి ఉదయం 9 గంటలకు ప్రారంభం నంచర్ల, గాదిర్యాల , మీదుగా మహమ్మదాబాద్, గ్రామంలో ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర సీనియర్ నాయకులు, గిరమౌని శ్రీనివాసులు, పాల్గొన్నారు కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ భారత్ సాధించినటువంటి విజయాన్ని ఆపరేషన్ సింధు ఆడవాళ్ళ సింధూరం తూడి చి నటువంటి ఉగ్రవాదులపై సాధించిన విజయంనీ కొనియాడడం జరిగింది. దేశంపై కన్ను వేస్తే ఏ దేశానికైనా ఇదే గతి పడుతుంది ఉగ్రవాదులను ఉగ్ర వాదాన్ని ప్రోత్సహించే ఏ దేశానైనా కూడా ప్రపంచ పటంలో లేకుండా చేసే సామర్థ్యం మన దేశానికి ఉందని గర్వంగా మన దేశం బలపడిందని చెప్పారు సైనికులకు భరోసాగా ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందని చెప్పారు ఈ కార్యక్రమం లో గండీడ్ మండల అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, కులకచ్చర్ల అధ్యక్షులు వెంకటేష్, పవన్ కుమార్, శ్రీనివాసులు రాజు, అన్ని గ్రామాల దేశ భక్తులు, యువజన సంఘాల నాయకులు, యువకులు పార్టీలకు అతీతంగా మన తిరంగా జెండాతో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



## సారంగపల్లిలో అర్ధరాత్రి దొంగల బీభత్సం

**అగ్ని ధారా న్యూస్, మందమర్రి మండలం మే 23:** మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం సారంగపల్లి గ్రామంలో.. గురువారం అర్ధరాత్రి సమయంలో ఒక ఇంట్లో దొంగలు 3,000 రూ.బీరువా పగలగొట్టి దొంగతనం చేయడం జరిగింది.సారంగపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన బచ్చలి సువర్ణ 46, భర్త లేదు ఒక కుమారుడు తల్లితో కలిసి రోజు కూలి పని చేసుకుని పొట్ట నింపుకునేవారు. గురువారం రోజున, ఎవరూ లేని సమయంలో..కొందరు దుండగులు బీరువా పగలగొట్టి కూలి పని చేసి కూడబెట్టుకున్న 3,000 రూ.చోరీ చేయడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న చుట్టుప్రక్కల స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో..కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నారు. గ్రామాలలో వ్యవసాయ బోరు మోటార్లకు రక్షణ లేదు,తాళం వేసి ఉన్న గృహాలు ఈ మధ్యకాలంలో ఎక్కువ దొంగతనాలకు గురవుతున్నాయని,పోలీస్ వ్యవస్థ గట్టి నిగా పెట్టి దొంగతనాలను అరికట్టాలని,గ్రామస్తులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.



## మెరిట్ స్కాలర్ షిప్ చెక్కులను అందజేసిన జనరల్ మేనేజర్

**అగ్ని ధారా న్యూస్, మందమర్రి మండలం,మే 23:** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో.. ఏర్పాటుచేసిన కార్యక్రమంలో..మెరిట్ స్కాలర్ షిప్ చెక్కులను జనరల్ మేనేజర్ జి.దేవేందర్ విద్యార్థి యొక్క తల్లిదండ్రులకు అందజేశారు. మందమర్రి ఏరియా వర్క్ షాప్ లో జనరల్ మజ్దూర్ గా పని చేస్తున్న,బొడ్డు కుమారస్వామి, కుమార్తె కుమారి బొడ్డు వైష్ణవి,ఉస్మానియా మెడికల్ కాలేజ్ హైదరాబాద్ లో ఎంబీబీఎస్ 4 వ సంవత్సరం చదువుతున్న వీరికి,పదివేల రూ.ల చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ జి. దేవేందర్ మాట్లాడుతూ... ఉన్నత చదువులు చదువుతున్న ఉద్యోగుల పిల్లలను ప్రోత్సహించేందుకు సింగరేణి సంస్థ ఈ మెరిట్ స్కాలర్ షిప్ ను అంద జేస్తుందని తమ పిల్లలను ఉన్నత చదువులో దిశగా.. ప్రోత్సహించినందుకు తల్లి దండ్రులను జనరల్ మేనేజర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో.. పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్,ఏఐటీయూసీ జి.ఎం స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి రమణ,ఆఫీస్ సూపరింటెండెంట్ రాజలింగు,పాల్గొన్నారు.



## ఏరియా జనరల్ మేనేజర్ చేతుల మీదుగా,కారుణ్య నియామక పత్రాలు అందజేత..

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మే 23:** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో.. ఏర్పాటు చేసిన, కార్యక్రమంలో మెడికల్ ఇన్ వాలిడేషన్ 10 డిఫరెంట్లీ ఏబుల్ డిపెండెంట్ లు 01 మొత్తం 11 మంది కి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ చేతుల మీదుగా..కారుణ్య నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి. దేవేందర్ మాట్లాడుతు...మందమర్రి ఏరియాలో ఇప్పటివరకు కారుణ్య నియామకాల ద్వార..1985 మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇతర పరిశ్రమలతో పోలిస్తే సింగరేణిలో పని స్థలాలు సమయాలు భిన్నంగా ఉంటాయని విధులకు గైర్హాజరు అయితే ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని కావున కష్టించి పనిచేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో.. పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఏ.ఐ.టీ.యూ.సీ జి.ఎం స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి రమణ,అధికారుల సంఘం అధ్యక్షులు రమేష్, డి.వై.పి.ఎం సత్య బోస్,ఆఫీస్ సూపరింటెండెంట్ రాయలింగు, పాల్గొన్నారు.



## ప్రజా ప్రభుత్వం లో అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం గట్టిపల్లి గ్రామంలో లబ్ధిదారులకు స్థానిక కాంగ్రెస్ నాయకులు పంచాయతీ కార్యదర్శి తో కలిసి మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి భూమి పూజ అనంతరం ప్రొసీడింగ్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఇల్లు లేని నిరుపేదలకు మిగిలిన వారికి కూడా త్వరలోనే రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ మంజూరు చేయించడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి , ఇంద్రమ్మ మాజీ ఎంపిటిసి మల్లి కేడి అంబాజీ, ఉప సర్పంచ్ అజీజ్, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు బి. నర్సింలు, హీనా బేగం ఆరిఫ్, పులిజాల విష్ణు, గ్రామపంచాయతీ సెక్రెటరీ శరత్ ఏ వెంకటరెడ్డి, ఎల్ మల్లేష్, టీ రాఘవేందర్ గౌడ్, చింతకాయల లక్ష్మణ్, ఏ.రవీందర్ గౌడ్ , ఏం జంగయ్య, ఎం.డి.గఫర్, పి.శేఖర్, వి.జంగయ్య,బి. ఆంజనేయులు, పి.శివుడు, గ్రామపంచాయతీ కరోబార్ పి. చంద్రకళ ,యన్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ

**ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :**తలకొండపల్లి మండలంలోని గట్టు ఇప్పలపల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్ గట్టు ఇప్పలపల్లి గ్రామ లో బిఆర్ఎస్ పార్టీ నాయకుల తో కలిసి గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మోకురాల అశోక్ గౌడ్, బి ఆర్ ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షుడు ఎదుల రాజు, మండల్ కృష్ణయ్య, ఎదుల శరత్ చంద్ర,అనిల్, బొంబాయి రాజు, మల్లేష్ గౌడ్, విజేందర్, పవన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు


# మారుపేర్ల సమస్యను పరిష్కరించాలి

**కార్మికుల పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.**
**ఐ కృష్ణ. ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు**
**సింగరేణిలో మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసుల పరిష్కారానికి ఆర్ జీ 1. జీఎం ఆఫీసు వద్ద ధర్నా.**




**అగ్నిధార న్యూస్,( రామగుండం):** సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వం మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని, కార్మికుల పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఐ .కృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం సింగరేణిలో మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్య పరిష్కారానికి కోరుతూ ఐ ఎఫ్ టీ యు ఆధ్వర్యంలో ఆర్ జీ 1 జీఎం కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణ మాట్లాడుతూ సింగరేణి సంస్థ లో గత 30 సంవత్సరాలుగా సర్వీస్ పూర్తి చేసి అనారోగ్య కారణాల వలన కార్పొరేట్ మెడికల్ బోర్డు వారిచే మెడికల్ ఇన్వాలిడెట్ ఉద్యోగం కొరకు దరఖాస్తు చేసుకుంటే విజిలెన్స్ అధికారులు మారుపేర్ల పై ఉద్యోగం చేసిన వారిని రెండు పేర్లు ఉన్నాయని కారణంతో దరఖాస్తు చేసుకున్న డిపెండెంట్ కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకుండా గత 15 సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. సకాలంలో సింగరేణి ఉద్యోగం రాక ఎలాంటి ఉపాధి మార్గం లేక కార్మికుల పిల్లలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని వారి కుటుంబాల పోషణకు భారంగా మారిందన్నారు. గతంలో మారుపేరుల సమస్యను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చిన ప్రభుత్వాలు ఈనాటికీ మారుపేరుల సమస్యను పరిష్కరించలేదన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం ప్రభుత్వం మారుపేర్ల సమస్యను పరిష్కరించి విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో జి ఎల్ బి కే ఎస్ (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ నరేష్, బి అశోక్,మారుపేర్ల బాధిత సంఘం నాయకులు శ్రావణ్, శ్రీనివాస్, రామిల్ల సందీప్, కొమరమ్మ, వెంకటేష్, రాజు, రామగుండం రీజియన్ కార్యదర్శి ఈ రామకృష్ణ నాయకులు జి మల్లేశం చింతల శేఖర్, ఎస్ ప్రసాద్, ఏ చంద్రయ్య, ఎం కొమరయ్య ,ఎడ్ల రవికుమార్, సదానందం లతో పాటు 30 మంది పాల్గొన్నారు.

# మంథని ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ



**– డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్**

**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని , మాత శిశు ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు జిల్లా సూపర్డెంట్ డాక్టర్ శ్రీధర్ సందర్శించి డాక్టర్స్ , స్టాఫ్ అటెండెన్స్ రిజిస్టర్ నీ తనిఖీ చేశారు.విధులకు హాజరు కాని డాక్టర్లు కు మెమోలు జారీ చేశారు.అదే విధంగా ఆసుపత్రికి వచ్చే రోగులకు పట్ల దురుసుగా ప్రవర్తించకుండా మర్యాదగా ప్రవర్తించి వారి యొక్క సమస్యను తెలుసుకుని నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఆదేశించారు. త్వరలోనే బయోమెట్రిక్ అటెండెన్సు అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు.అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు గర్భిణీలకు తక్షణమే వైద్య సేవ అందించాలని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాలు నేపథ్యంలో అంబులెన్సు 102 వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.

## గండీడ్ మండల కేంద్రంలో 4 వ రోజు టీచర్ ట్రైనింగ్



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/: గండీడ్ :**మండల కేంద్రంలో నాలుగవ రోజు టీచర్ ట్రైనింగ్ ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమైనది. ఆర్.పి లు సంజీవ రెడ్డి, కుర్మయ్య గణితం సబ్జెక్ట్ లో ప్రాథమిక దశ విద్యార్థులకు బోధన అర్థం అయ్యే విదంగా వాళ్ళ స్థాయికి దిగి బోధించాల్సిన అవసరం ఉంది అని తెలిపారు. నంబర్స్ కు అవగాహన కల్పించాలి.అప్పుడే విద్యార్థులకు గణితంపై ఆసక్తి ఏర్పడుతుంది. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆర్.జనార్దన్, డి.ఆర్.పి హిమబిందు, డి.సంజీవ రెడ్డి, రెడ్డిపల్లి సంజీవ రెడ్డి, మహిపాల్ రెడ్డి,కృష్ణారెడ్డి, దయనంద్,కుర్మయ్య, శ్రీనివాస్, రవీందర్ పి.ఆర్.టి.యు మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, టి.ఎస్.యు.టి.ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, టి.జి.యు. ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, సి.పి.ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి దోమ లక్ష్మయ్య మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ సర్పంచులు

**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)":** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలో శ్రీ వీరభద్రేశ్వర ఆలయంలో పిప్పడుంపల్లి గ్రామానికి చెందిన హరికృష్ణ వివాహ వేడుకల్లో పాల్గొన్న వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ప్రవీణ్ కుమార్ హనుమంతు నాగార్జున నరేష్ కృష్ణ ప్రవీణ్ విట్టల్ రెడ్డి కిష్టారెడ్డి మాజీ ఎంపిటిసిలు కుటుంబ సభ్యులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు



## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలపై నిత్యం ఉండాలి

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :**తలకొండపల్లి మండల పరిధిలోని జూలపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని శ్రీ వెంకటేశ్వర సామిని దర్శించుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలు పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన స్వామివారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో, పిసిసి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ, పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శతాబ్ది టౌన్షిప్ అధినేత కాసు శ్రీనివాస్ రెడ్డి,మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తాజా మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థలు అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు భక్తులు గుడి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయానికి ముప్పైవేల రూపాయల విరాళం



**ముత్తారం అగ్నిదారా న్యూస్ :**ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయానికి నిత్యం భక్తులు వస్తు ఉంటారు దేవాలయంలో నీటి సమస్య తెలిసి గుడి సమీపంలో బోర్(చేతి పంపు) వెపించుటకు అడవిశ్రీరాంపూర్ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ బర్ల రాధమ్మ-చంద్రమౌళి చిన్న కుమారుడు బర్ల ఇనాయ సంధ్య-రునిల్ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ఆవరణంలో బోర్ వేయుటకు ఆలయ కమిటీ సభ్యులకు 30,000/- వేల రూపాయలు చెక్ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ బర్ల రునీల్ కుటుంబానికి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు

## అడవిశ్రీరాంపూర్ శ్రీ రామాంజనేయ ట్రాక్టర్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్నిక.

- అధ్యక్షుడిగా పుప్పాల కమలాకర్.
- ప్రధాన కార్యదర్శిగా మారం నారాయణ.




**ముత్తారం, అగ్నిదారా న్యూస్:** ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన శ్రీ రామాంజనేయ ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ ఎన్నిక శుక్రవారం జరిగింది.అధ్యక్షుడిగా పుప్పాల కమలాకర్,ఉపాధ్యక్షుడిగా శేరు రాజేశం,ప్రధాన కార్యదర్శిగా మారం నారాయణ,సహాయ కార్యదర్శిగా సోమిడి ప్రభాకర్,కోశాధికారిగా తోడేటి రవి లను ఏకిగ్రీవంగా ఎన్నుకున్నారు.కార్యవర్గ సభ్యులుగా మద్రి శ్రీకాంత్,సందెల శ్రీనివాస్,పునగుర్తి గట్టయ్య,బుడిమే కుమార్ ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ట్రాక్టర్ యూనియన్ బలోపేతం కోసం కృషి చేస్తామని యూనియన్ అభివృద్దే లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ ఓనర్లు,డ్రైవర్లు,రైతులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాం.

ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్.



**అగ్నిధార న్యూస్,(రామగుండం):** సింగరేణి ఆర్జీ వన్ ఏరియాలోని జిడికె 2ఏ ఇంక్లైన్ లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని యాజమాన్యం తో మాట్లాడి పరిష్కారం చేస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న మాట్లాడుతూ, ముఖ్యంగా క్యాంటీన్ లో కార్మికులు టీ టిఫిన్ లు చేసే సమయంలో సీటింగ్ సౌకర్యం లేదని, నిలబడి టిఫిన్ లు చేయడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని, అదేవిధంగా మైన్ కు వచ్చే దారిలో బొగ్గు కుప్పలు ఉన్నాయని, వాటి వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వాటిని తొలగించే విధంగా యాజమాన్యం తో మాట్లాడి పరిష్కారం చేయాలని కార్మికులు కోరారని ఆయన తెలిపారు, వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎల్లా గౌడ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను, పిట్ సెక్రటరీ కారంపూడి వెంకన్న, నాయకులు ఎరవెల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఐఎన్టీయూసీ కార్యదర్శి పూసాల తిరుపతి.



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** సింగరేణి ఎన్టీపీసీ, ఆర్ ఎఫ్ సి ఎల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మిక సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర మినిమం వేజ్ బోర్డ్ అడ్వైజర్ చైర్మన్ జనక్ ప్రసాద్ ను రాష్ట్ర ఐ ఎన్ టి యు సి కార్యదర్శి పూసాల తిరుపతి కోరారు. ఈ మేరకు శుక్రవారం పూసల తిరుపతి వేజ్ బోర్డ్ అడ్వైజర్ చైర్మన్ జనక్ ప్రసాద్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై మాట్లాడారు. ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికులకు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం విఫలమైందని కార్మిక సమస్యల పరిష్కారం కోసం తమవంతు కృషి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన వేజ్ బోర్డు అడ్వైజరీ చైర్మన్ అన్ని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

## లాభాల్లో ట్రేడవుతున్న దేశీయ స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాల నడుమ మదుపర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. దీంతో ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు ప్రధాన షేర్లలో కొనుగోళ్ల అండతో ప్రస్తుతం లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఉదయం 9 గంటల 27 నిముషాల సమయంలో సెన్సెక్స్ 235 పాయింట్ల లాభంతో 81,251 వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ 114 పాయింట్ల లాభంతో 24,728 వద్ద ఉన్నాయి. సెన్సెక్స్‌లోని 30 షేర్లలో ఎటర్నల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐటీసీ, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్ లాంటి షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. సన్ ఫార్మా, ఐసీఐసీఐ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా (ఎంఅండ్ఎం), టైటాన్ షేర్లు నష్టాల్లో కదలాడుతున్నాయి.

# నాణ్యమైన విత్తనాలను అమ్మాలి





నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలి
జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.
విత్తనాల స్టాక్ అందుబాటులో పెట్టుకోవాలి.
అకాల వర్షాల నష్టాల నివారణ కు ముందస్తు సాగు చేయాలి.
రైతులకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు.
విత్తనాల విక్రయంలో ఈ పాస్ యంత్రాల వినియోగంపై శిక్షణ.

**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, మే -20:** పెద్దపల్లి జిల్లాలోని రైతులకు నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమావేశ మందిరంలో విత్తనాల విక్రయం లో ఈ పాస్ యంత్రాల వినియోగంపై రిటైలర్లకు నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి కరుణాకర్, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేటి అవినాష్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి జిల్లాలో విత్తనాల డీలర్లు నిబంధనలు పాటిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే అమ్మాలని, రాబోయే సీజన్ లో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో రాబోయే వానాకాలం సాగుకు అవసరం అయ్యే విత్తనాలు ఏ ప్రాంతంలో ఎంత డిమాండ్ ఉంటుందో అంచనా వేసి దానికి అనుగుణంగా అక్కడ ఆ విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.

వానాకాలం పంటకు అవసరమైన ఎరువులు, డీఏపి టన్నుల స్టాక్ అందుబాటులో ఉందని, డీలర్ల వద్ద ఉన్న స్టాక్ వివరాలను ఈ పాస్ యంత్రాల్లో అప్ డేట్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఎరువుల లభ్యత పై అసత్య ప్రచారాలు వ్యాప్తి చెందకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. గ్రీన్ మ్యాన్యుర్ స్టాక్ ను కూడా ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని అన్నారు.

గత 2 సంవత్సరాలతో పోలిస్తే ప్రస్తుతం రెండింతలు అధికంగా ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా పంట కాలాన్ని రెండు వారాలు ముందుకు జరపాలని కోరుతున్నామని, దానికి అనుగుణంగా అవసరమైన విత్తనాలు ఎరువులు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు.

రైతులకు ఎరువులు విత్తనాలు విక్రయించే సమయంలో పంట కాలాన్ని రెండు వారాల పాటు ముందుకు జరుపడం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ కోరారు. నకిలీ విత్తనాలు అమ్మే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

రైతులకు విత్తనాలు అమ్మే సమయంలో నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. విత్తనాల బ్యాగ్ పై లేబుల్, నిల్వ చివరి గడుపు తేదీ మొదలగు వివరాలకు స్పష్టంగా తెలియజేసి అమ్మాలని అన్నారు. విత్తనాల అమ్మకం రికార్డ్ వివరాలు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

విత్తనాలను లైసెన్స్ ఉన్న డీలర్లు, రిటైలర్లు మాత్రమే విక్రయించాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తమ క్లస్టర్ పరిధిలో ఎవరైనా అనధికారంగా విత్తనాలు విక్రయిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నకిలీ విత్తనాలు సరఫరా చేస్తే సంబంధిత డీలర్ల నుంచి రైతులకు శాస్త్రీయంగా నష్టపరిహారం అంచనా వేసి చెల్లించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.


రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేటి అవినాష్ రెడ్డి మాట్లాడుతూ

రైతులకు నేరుగా రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ నుంచి నాణ్యమైన విత్తనాలు అందే విధంగా కృషి చేస్తున్నామని, డీలర్లు సైతం ఈ విషయంలో పూర్తి స్థాయి సహకారం అందించాలని అన్నారు. రైతులకు ఎక్కడ నష్టాలు రాకుండా నాణ్యమైన విత్తనాలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.

రైతులకు ఊరు పేరు లేని విత్తనాలు అమ్మడానికి వీలు లేదని అన్నారు. దిగుబడి కూడా ప్రభుత్వ రంగ సంస్థలో తయారు చేసిన విత్తనం బాగా ఉందని అన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం విత్తనాల రకాలు అందుబాటులో ఉన్నాయని, పెద్దపల్లి జిల్లాలో కనీసం పదివేల క్వింటాళ్లు ప్రభుత్వ రంగ విత్తనాలు అమ్మాలని డీలర్లకు సూచించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మేనేజర్ విష్ణువర్ధన్ రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, మండల వ్యవసాయ అధికారులు, డీలర్లు,తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన విద్యా బోధన జరగాలి




జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** ప్రభుత్వ ఉపాధ్యాయులు వారి సబ్జెక్టులో ప్రావీణ్యత మెరుగు పరుచుకునేందుకు స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. పిల్లలకు లెక్కలు సులువుగా అర్థమయ్యే విధంగా ఏ విధంగా బోధించాలి అనే అంశంపై

లెక్కల మాస్టర్లకు మరో ఉపాధ్యాయుడు బోధిస్తుండగా కలెక్టర్ సైతం తరగతి గదిలో కూర్చొని పరిశీలించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని ప్రతి విద్యార్థిని సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయుడు బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఆ విద్యార్థి పదవ తరగతిలో ఫెయిల్ అయితే ఉపాధ్యాయుడు ఫెయిల్ అయినట్లేనని భావించాలని తెలిపారు. ఈసారి పాఠశాలలో ఏ సబ్జెక్టులో అయితే విద్యార్థులు ఫెయిల్ అవుతారో అట్టి ఉపాధ్యాయుని పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

వనపర్తి జిల్లాలో పదవ తరగతిలో మెథమటిక్స్ లో ఎక్కువ మంది విద్యార్థులు ఫెయిల్ అవుతున్నారని అందువల్ల మ్యాథమెటిక్ ఉపాధ్యాయులు బోధన పై ప్రత్యేక దృష్టి సారించాలనీ సూచించారు.

విద్యార్థులకు లెక్కలు అర్థమయ్యే విధంగా బోధించాలని విద్యార్థికి లెక్కలు బాగా అర్థమైతే మరే సబ్జెక్టులోను ఫెయిల్ కాదని తెలియజేశారు.

ప్రైవేటు పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయులతో పోల్చుకుంటే ప్రభుత్వ పాఠశాలలో బోధించే ఉపాధ్యాయులు చాలా ఉత్తమ ఉపాధ్యాయులు ఉంటారని అందులో ఎలాంటి సందేహం లేదన్నారు. చేయాల్సింది కేవలం పాఠశాలలో విద్యార్థులకు అంకిత భావంతో బాధ్యతగా బోధించడమే అని గట్టిగా చెప్పారు. జిల్లా విద్యా అధికారి మహమ్మద్ ఘనీ, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
మే 27 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే
కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన జాగ్రత్తలు పాటించాలి.



**అగ్నిధారన్యూస్, పెద్దపల్లి, మే -23:** రానున్న 3 నుంచి 4 రోజులపాటు పెద్దపల్లి జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా మన పెద్దపల్లి జిల్లాలో మే 27 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు, ధాన్యం కొనుగోలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. రైతులు భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, విక్రయించని ధాన్యం భద్రపర్చుకోవాలని, వాతావరణంలో వస్తున్న మార్పులను గమనిస్తూ ఉండాలని, వర్షాలు కురిసే నేపథ్యంలో ధాన్యం తడువకుండా టార్పాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు.

# వైద్యులు ఆసుపత్రిలో అందుబాటులో ఉండాలి

**అప్పుడే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయి**

**వైద్య ఆరోగ్యశాఖ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.**

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** వైద్యులు డిపార్ట్మెంట్ ఆఫ్ హెడ్ లు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉండాలని అప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. శుక్రవారం ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆసుపత్రి సూపర్డెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫ్ హెడ్స్ లతో సమీక్ష నిర్వహించారు.

ప్రభుత్వాసుపత్రిలో డిపార్ట్మెంట్ ఆఫ్ హెడ్ లు అందుబాటులో లేకపోతే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించలేమనే విషయాన్ని గుర్తించాలని అన్నారు.

ఇకనుండి బయోమెట్రిక్ తో పాటు మ్యానువల్ హాజరు రిజిస్టర్ ప్రతినెల తన వద్దకు పంపించాలని ఆదేశించారు.

అనంతరం కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రి, మాత శిశు సంరక్షణ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్య శాఖలో కొత్తగా నియామకం జరిగిన తర్వాత ఎంతమంది వైద్య సిబ్బంది హాజరయ్యారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.

వైద్యులు ప్రత్యేక చొరవ తీసుకొని ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

రేడియాలజిస్టులు అందుబాటులో వచ్చినందున గర్భిణీలకు టీఫా స్కానింగ్ కచ్చితంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఆసుపత్రులలో మౌళిక సదుపాయాలపై చర్చిస్తూ రోగులకు అవసరందిన వీల్ చైర్ లు, కూర్చోడానికి బెంచిలు మరిన్ని కొనుగోలు చేసే విధంగా ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు.

ప్రతినెల 400 ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే విధంగా చూడాలని సూచించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి వైద్యం పై చర్చిస్తూ ఆపరేషన్ థియేటర్ అందుబాటులోకి వచ్చినందున జిల్లాలో కంటి పొరలతో ఇబ్బందులు పడుతున్న వారికి శస్త్ర చికిత్సల ద్వారా వైద్యం చేయాలని ఆదేశించారు. ఈ విషయమై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రచారం కల్పించాలని తెలిపారు.

జిల్లాలో చెవి, ముక్కు, గొంతు నొప్పి వ్యాధులతో బాధ పడే వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ ఎన్ టి ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని టి ఎస్ ఎం ఐ డి సి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.



అదేవిధంగా మాత శిశు వైద్య కేంద్రం వద్ద నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ ను సాధ్యమైనంతవరకు త్వరగా పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు.

అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని వివిధ వార్డులను సందర్శించి రోగులతో వైద్య సేవల పై వివరాలు తెలుసుకున్నారు.

మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్మయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాసుపత్రి సూపర్డెంట్ రంగారావు డిపార్ట్మెంటల్ హెడ్స్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఎన్ కౌంటర్
# కన్నుమూసిన విజయలక్ష్మి అలియాస్ భూమిక

**12 ఏళ్లుగా అజ్ఞాతంలోనే..**

**ఉద్యమాలకు ఆకర్షితురాలై వెళ్లి మృత్యువు ఒడిలోకి..**

**సొంతూరు కేశంపేట మండలం వేములనర్వ**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** ఉన్నత చదువులకు హైదరాబాద్ వెళ్లిన యువతి అక్కడి నుంచే అన్నల ఉద్యమబాట పట్టింది. పన్నెండు ఏళ్లుగా అజ్ఞాతంలోనే ఉండి ఛత్తీస్గడ్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో కన్నుమూసింది. ఆమె రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండలం వేములనర్వ గ్రామానికి చెందిన వన్నాడ విజయలక్ష్మి అలియాస్ భూమిక. గ్రామంలోని వన్నాడ సాయిలు గౌడ్ మొదటి భార్య రాధమ్మకు ముగ్గురు అడపిల్లలు. విజయలక్ష్మి మూడో సంతానం. విజయలక్ష్మి పుట్టిన ఏడాదికి పాము కాటుకు గురై రాధమ్మ మృతి చెందింది. విజయలక్ష్మి కేశంపేటలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి వరకు చదివింది. అనంతరం అక్కడే ప్రైవేట్ పాఠశాలలో ఇంటర్మీడియెట్ పూర్తి చేసింది. డిగ్రీ మహబూబ్ నగర్లోని ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళ కళాశాలలో చదివింది. అనంతరం నిజాం కళాశాలలో ఎల్ఎల్ బి చేస్తున్న సమయంలో ఉద్యమాల పట్ల ఆకర్షితురాలై ఉద్యమబాట పట్టిం ది. అప్పటి నుంచి కుటుంబ బంధాలను తెంచుకుంది. ఉద్యమంలోకి వెళ్లిన తర్వాత విజయలక్ష్మితో ఎప్పుడూ మాట్లాడలేదని, గ్రామంలోకి రాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. చదువుకుంటున్న సమయంలో గ్రామంలో చిన్నపిల్లలకు ఉచితంగా ట్యూషన్లు చెప్పినట్టు గ్రామస్తులు తెలిపారు.

షాక్ లో గ్రామస్తుల, విజయలక్ష్మి పన్నెండేళ్ల క్రితం గ్రామాన్ని వదిలి తిరిగి రాకుండా అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. ఎక్కడో చత్తీస్గడ్ రాష్ట్రంలో జరిగిన ఆపరేషన్ కగార్ లో మృత్యుపాలైయిందని తెలిసి గ్రామస్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఇన్నాళ్లు ఎక్కడ ఉందో ఏం చేస్తుందో తెలియక విజయలక్ష్మి గురించి కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఏనాడో మర్చిపోయారు. మళ్లీ ఈనాటికి నక్సల్ బరిలో ఉంటూ



ఉద్యమాల కోసమే ఊపిరి పోయిందన్న సమాచారం తెలుసుకుని గ్రామస్తులు షాక్ కు గురయ్యారు.

## ఇంగ్లండ్ బ్యాటర్ల సెంచరీల మోత..
# ఏకంగా 565 పరుగులు

సొంత గడ్డపై టీమిండియాతో టెస్టు సిరీస్‌కు ముందు ఇంగ్లండ్ క్రికెట్ జట్టుకు అదిరిపోయే ప్రాక్టీస్ లభించింది. నాటింగ్‌హామ్ వేదికగా జింబాబ్వేతో జరుగుతున్న ఏకైక టెస్టులో ఇంగ్లండ్ బ్యాటర్లు దంచి కొట్టారు. ఇంగ్లండ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ సాధించింది. 498/3 ఓవర్ నైట్‌స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్.. తమ మొదటి ఇన్నింగ్స్‌ను 565/6 వద్ద డిక్లేర్ చేసింది. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్లు జాక్ క్రాలీ (171 బంతుల్లో 124బీ 14 ఫోర్లు), బెన్ డకెట్ (134 బంతుల్లో 140బీ 20 ఫోర్లు, 2 సిక్స్‌లు), ఒలీ పోప్ (163 బంతుల్లో 171, 24 ఫోర్లు, 2 సిక్స్‌లు) భారీ శతకాలతో కదం తొక్కగా... హ్యారీ బ్రూక్(58), రూట్(34) పరుగులతో రాణించారు. జింబాబ్వే బౌలర్లలో ముజారబానీ మూడు వికెట్లు పడగొట్టగా.. చవింగా, మాధవీరే, రజా తలా వికెట్ సాధించారు .కాగా ఇంగ్లండ్ జట్టు తొలి రోజే రికార్డు స్థాయిలో 88 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 498 పరుగులు చేసింది. టెస్టు క్రికెట్‌లో తొలి రోజు నమోదైన రెండో అత్యధిక స్కోరు ఇదే కావడం గమనార్హం. అంతకుముందు 2022లో పాకిస్తాన్‌పై ఇంగ్లండ్ తొలి రోజు 506/4 పరుగులు చేసింది. మరో 9 పరుగులు చేసుంటే ఇంగ్లీష్ జట్టు తమ రికార్డును తామే బ్రేక్ చేసేది.

ఇంగ్లండ్: జాక్ క్రాలే, బెన్ డకెట్, జో రూట్, ఓల్లీ పోప్,



హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జామీ స్మిత్ (వికెట్ కీపర్), గస్ అట్కిన్సన్, సామ్యూల్ జేమ్స్ కుక్, జోష్ టంగ్, షోయబ్ బషీర్ జింబాబ్వే: బెన్ కర్రాన్, బ్రియాన్ బెన్నెట్, క్రెయిగ్



ఎర్విన్ (కెప్టెన్), సీన్ విలియమ్స్, సికందర్ రజా, వెస్లీ మాధేవెరే, తఫాద్జ్వా త్సిగా (వికెట్ కీపర్), రిచర్డ్ నగరవ, బ్లెస్సింగ్ ముజారబానీ, తనకా చివంగ, విక్టర్ న్యౌచి

# సరికొత్త రికార్డు స్థాయికి బిట్‌కాయిన్ ధర

బిట్‌కాయిన్ సరికొత్త రికార్డ్ బ్రేక్ చేసింది. జనవరి 2025 తర్వాత మరోసారి ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుంది. ఈ క్రమంలో మే 22, 2025న ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టోక రెన్సీ అయిన బిట్‌కాయిన్ 2 శాతం పెరిగిపోయి సరికొత్త గరిష్టానికి చేరింది. ఈ వారం బిట్‌కాయిన్ సరికొత్త సృష్టించిం ది. ఈ క్రమంలో బిట్‌కాయిన్ ధర మొదటిసారిగా వి110, 000 (రూ.91 లక్షలకు పైగా) స్థాయికి చేరుకుంది. ఆసియా మార్కెట్లలో గురువారం ఉదయం ట్రేడింగ్ సమయంలో బిట్‌కాయిన్ 2.2% వరకు పెరిగి రికార్డ్ స్థాయిని తాకింది. అమెరికాలో స్టేబుల్‌కాయిన్ బిల్లు గురించి అంచనాలు పెరిగిన నేపథ్యంలో ఈ బూమ్ వచ్చింది. ఇది క్రిప్టోకరెన్సీకి కొత్త నియమాలను సృష్టిస్తుందని నమ్ముతున్నారు. ఎక్స్ఛేంజ్‌లో వ్యాపారులు కొనుగోలు చేసిన కాల్ ఆప్షన్‌లలో, అత్యధిక ఓపెన్ ఇంటరెస్ట్ %వి110,000, వి120,000, వి%300,000 స్థాయిలో ఉన్నాయి. ఈ ఎంపికలన్నీ జూన్ 27తో ముగిసిపోతాయి. ఈ క్రమంలో బిట్‌కాయిన్ మరింత పెరుగుతుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. మైఖేల్ సాయిలర్‌తో అనుబంధించబడిన స్ట్రాటజీ అనే కంపెనీ ఇప్పటివరకు %వి%50 బిలియన్ల (రూ.4 లక్షల కోట్లకు పైగా) విలువైన బిట్‌కాయిన్‌లను కొనుగోలు చేసింది. ఇది కాకుండా, కన్వర్టిబుల్ బాండ్లు, ప్రిఫర్డ్ స్టాక్స్ వంటి అనేక కొత్త టెక్ కంపెనీలు కూడా వివిధ మార్గాల్లో బిట్‌కాయిన్‌లను సేకరిస్తున్నాయి. కాంటర్ ఫిట్జ్‌గెరాల్డ్ యూనిట్ అయిన టెథర్ హోల్డింగ్స్, సాఫ్ట్‌బ్యాంక్ గ్రూప్ కలిసి ట్వంటీ వన్ క్యాపిటల్ ఇంక్ అనే కొత్త కంపెనీని ఏర్పాటు చేశాయి. ఇవి బిట్‌కాయిన్ ట్రెజరీపై పని చేస్తాయి. దీంతో పాటు, వివేక్ రామస్వామి కంపెనీ స్ట్రైవ్ ఎంటర్‌ప్రైజెస్ కూడా నాస్‌డాక్ అసెట్ ఎంటిటీస్ ఇంక్‌లో జాబితా చేయబడింది. ఈ క్రమంలో జనవరి, ఏప్రిల్ మధ్య జరిగిన బిట్‌కాయిన్ మునుపటి క్షీణతను తాకిందని ×+ విశ్లేషకుడు టోనీ సైకామోర్ అన్నారు. నిజానికి అది ఒక దిద్దుబాటని, మాంద్యం కాదని అన్నారు. కానీ ఇప్పుడు బిట్‌కాయిన్ వి110,000పైన నిలదొక్కుకుంటే, తదుపరి లక్ష్యం వి 125,000



చేరుకుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. బిట్‌కాయిన్ ధరలలో నిరంతర పెరుగుదల స్టేబుల్‌కాయిన్ చట్టంపై అంచనాలు, పెద్ద కంపెనీల నుంచి క్రిప్టో మార్కెట్ ఆసక్తి మరోసారి బుల్లిష్ మోడ్‌లోకి తీసుకొచ్చింది. ఈ క్రమంలో రాబోయే వారాల్లో బిట్‌కాయిన్ ధరలు మరింత పెరుగుతా యని ఆయా వర్గాలు భావిస్తున్నాయి.

## టిటిడి ధర్మకర్తల మండలి ఎక్స్ అఫిషియో సభ్యునిగా దివాకర్ రెడ్డి ప్రమాణస్వీకారం

**తిరుమల :** టిటిడి ధర్మకర్తల మండలి ఎక్స్ అఫిషియో సభ్యునిగా తుడ ఛైర్మన్ దివాకర్ రెడ్డి శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. శ్రీవారి ఆలయంలోని బంగారు వాకిలి చెంత టిటిడి అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. దివాకర్ రెడ్డి శ్రీవారిని దర్శించుకున్న అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం అదనపు ఈవో శ్రీవారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్నిఅందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, బోర్డు సెల్ డిప్యూటీ ఈఓ ప్రశాంతి, విజిఓ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ఓఎస్‌డీనంటూ మోసం

**హైదరాబాద్ :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేరుతో మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇతను మాజీ రంజీ క్రికెట్ ప్లేయర్. గతంలో కూడా ఇలాంటి మోసాలకు పాల్పడినట్టు రికార్డు ఉంది. శ్రీకాకుళం జిల్లా బుడమూరు నాగరాజు అనే వ్యక్తి మరోసారి మోసాలు చేస్తూ పోలీసులకు చిక్కాడు. ఈసారి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేరు చెప్పి వివిధ సంస్థల నుంచి వసూళ్లకు పాల్పడినట్టు కేసు నమోదు అయింది. ఈ మేరకు గురువారం పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓఎస్‌డీని అని చెప్పుకొని వివిధ సంస్థల నుంచి వసూళ్లకు పాల్పడ్డాడు. ఆంధ్రా రంజీ మాజీ క్రికెటర్ అయిన నాగరాజుది శ్రీకాకుళం జిల్లా నర్సన్నపేట. ఇలా ప్రముఖుల పేర్లు చెప్పుకొని ఈజీగా డబ్బులు సంపాదించే మోసాలు ఎప్పటి నుంచో చేస్తున్నాడు. గతంలో ఇలాంటి కేసుల్లోనే ఇరుక్కున్నాడు. అయినా తన బుద్ధి మార్చుకోలేదు. మళ్లీ అలాంటి ప్రయత్నం చేసి అరెస్టు అయ్యాడు. ఈసారి కూడా సీఎం రేవంత్ రెడ్డి పేరు చెప్పి వసూళ్లకు ప్రయత్నించాడు. రేవంత్ రెడ్డి ఓఎస్‌డీ పేరుతో ఫేక్ మెయిల్ ఐడీలు, ఇతర గుర్తింపు కార్డులు సృష్టించి వివిధ సంస్థలను బెదిరించాడు. వ్యాపారులకు ఫోన్‌లు చేసి వసూళ్ల దందా మొదలు పెట్టాడు. కొందరు వ్యాపారులు ఆరా తీస్తే ఇదంతా ఫేక్ అని తెలిసింది. దీంతో విషయాన్ని సీఎంవో అధికారులకు చేరవేశారు. ముఖ్యమంత్రి పేరుతో దందా చేస్తున్న వ్యక్తిపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు అందింది. కేసు నమోదు చేసిన పోలీసులు నాగరాజుపై నిఘా పెట్టి అరెస్టు చేశారు. శ్రీకాకుళంలో ఉండగానేపోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి హైదరాబాద్ తీసుకొచ్చారు. అతని వద్ద ఉన్న ఫోన్, ఇతర గాడ్జెట్స్‌ను సీజ్ చేశారు. నాగరాజు గతంలో కూడా ఇలాంటి మోసాలకు పాల్పడ్డాడు. 2020లో ప్రముఖల పేర్లు చెప్పుకొని వ్యాపారులను బెదిరించి డబ్బులు వసూళ్లు చేసేందుకు యత్నించాడు. అప్పుడు కూడా కేసులు నమోదు అయ్యాయి. ప్రస్తుతం అతనిపై నాన్‌బెయిల్‌బుల్ వారెంట్ నాంపల్లి కోర్టులో పెండింగ్‌లో ఉంది. ఒకటికాదు రెండు కాదు పదిహేనుకుపైగా కేసుల్లో ఇతని ప్రమేయం ఉందని పోలీసులు చెబుతున్నారు.

## మెట్రో కొత్త చార్జీలు

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో అధిక మంది జనాలు మెట్రోల్లో ప్రయాణిస్తుంటారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా సులువుగా గమ్యస్థానాల్ని చేరడానికి మెట్రో మార్గాన్ని ఎంచుకుంటున్నారు. అయితే తాజాగా మెట్రోల్లో చార్జీలను పెంచుతూ యాజమాన్యం ప్రకటన జారీ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై సర్వత్రా వ్యతిరేకత రావడంతో ఎల్ అండ్ టీ యూటర్న్ తీసుకుంది. పెంచిన మెట్రో చార్జీలను సవరించిన హైదరాబాద్ మెట్రో సంస్థ.. శుక్రవారం కొత్త చార్జీల చార్టును విడుదల చేసింది. ఇందులో 10 శాతం డిస్కౌంటు ఇస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. తగ్గిన చార్జీలు మే 24వ తేదీ నుంచి అమలులోకి రానున్నట్టు మెట్రో రైలు సంస్థ ప్రకటించింది. ఈ మేరకు కొత్త చార్జీలు విడుదల చేసింది.



ఫేర్ జోన్ వారీగా సవరించిన హైదరాబాద్ మెట్రో రైల్ కొత్త చార్జీల చార్టు ఇదే..

2 కిలోమీటర్లలోపు ఛార్జీ రూ.11

2 నుంచి 4 కిలోమీటర్ల వరకు ఛార్జీ రూ.17

4 నుంచి 6 కిలోమీటర్ల వరకు ఛార్జీ రూ.28

6 నుంచి 9 కిలోమీటర్ల వరకు ఛార్జీ రూ.37

9 నుంచి 12 కిలోమీటర్ల వరకు ఛార్జీ రూ.47

12 నుంచి 15 కిలోమీటర్ల వరకు ఛార్జీ రూ.51

15 నుంచి 18 కిలోమీటర్ల వరకు ఛార్జీ రూ.56

18 నుంచి 21 కిలోమీటర్ల వరకు ఛార్జీ రూ.61

21 నుంచి 24 కిలోమీటర్ల వరకు ఛార్జీ రూ.65

24 ఆపై కిలోమీటర్లకు ఛార్జీ రూ.69

జోన్ వారీగా ఫేర్ ఫిక్సేషన్ కమిటీ నిర్ణయించిన పెంపునకు సంబంధించి ప్రయాణికులకు 10 శాతం డిస్కౌంటు ఇస్తూ ఈ మేరకు ప్రకటన జారీ చేసింది. మే 24 నుంచి పేపర్ క్యూఆర్/టోకెన్, డిజిటల్ టికెట్లు, స్మార్ట్ కార్డులు.. అన్ని చెల్లింపులకు వర్తిస్తుంది. ప్రయాణికులు స్మార్ట్ కార్డులు, డిజిటల్ ప్లాట్‌ఫాంలను ఉపయోగించి స్మార్ట్‌గా ప్రయాణించాలని ప్రయాణికులకు మెట్రో సంస్థ విజ్ఞప్తి చేసింది. నగర వాసులకు సురక్షితమైన, విశ్వసనీయమైన, అందుబాటు స్థాయిలో చార్జీలతో మెట్రో సేవలను అందించాలన్న లక్ష్యంతో ఎల్ అండ్ టీ మెట్రో రైల్ (హైదరాబాద్) లిమిటెడ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఇతర వివరాలు అధికారిక వెబ్‌సైట్ లిలిలి.శ్రీబిఎవబితీనీ.ఇనీఎలో చెక్ చేసుకోవచ్చు.

## వాయుగండం, అల్పపీడనం.. వానలే ..వానలు

**హైదరాబాద్ :** రాగల 2-3 రోజులలో కేరళ తీరాన్ని నైరుతి రుతుపవనాలు తాకనున్నాయి. తూర్పు మధ్య అరేబియా సముద్రంపై ఏర్పడిన చక్రవాత ఆవర్తనం ప్రభావంతో, తూర్పు మధ్య అరేబియా సముద్రం, దక్షిణ కోంకణ్ ? గోవా తీర ప్రాంత సమీపంలో



అల్పపీడనం ఏర్పడింది. దీంతో రాగల 24 గంటల్లో అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. మరోవైపు ఈనెల 27న పశ్చిమ మధ్య, సమీప ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో మరో అల్పపీడన ఏర్పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ రోజు తెలంగాణలోని అదిలాబాద్, కొమరంభీం, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉంది. ఈ రోజు తెలంగాణలోని ఆరు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.తెలంగాణలోని రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, బయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన మోస్తారు వర్షం కురిసే అవకాశం ఉంది.



# గరుడన్ తెలుగు రీమేకె 'భైరవం' ఏ ఓటీటీలో ఉందంటే

'భైరవం' సినిమా మే 30న విడుదల కానుంది. ఇప్పుడు ఈ సినిమా పరిస్థితి ఎలా ఉందంటే ముందు నుయ్యి.. వెనుక గొయ్యిలా ఉంది. ఈ సినిమా ఓరిజినల్ కాపీ అమెజాన్ ప్రైమ్‌లో ట్రెండ్ అవుతుంది. అలాంటప్పుడు రీమేక్ భైరవం కోసం జనాలు థియేటర్‌కు వస్తారా అనే సందేహాలు వస్తున్నాయి. మరోవైపు ఈ సినిమా దర్శకుడు విజయ్ కనకమేడల నోటిదురుసు వల్ల బాయ్‌కాట్ భైరవం అనే హ్యాష్‌ట్యాగ్ నెట్టింట వైరల్ అవుతుంది. ఒకవైపు వైఎస్సార్‌సీపీ ఫ్యాన్స్..మరోవైపు మెగా అభిమానులు భైరవం సినిమా చూడొద్దని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున్న ప్రచారం చేస్తున్నారు. తమిళ సినిమా 'గరుడన్'కు రీమేక్‌గా 'భైరవం' సినిమాను విజయ్ కనకమేడల తెరకెక్కించాడు. గతేడాదిలో తమిళ్‌లో మాత్రమే విడుదలైన గరుడన్ భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమా అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతుంది.తమిళ నటుడు సూరి లీడ్ రోల్లో నటించగా అతని స్నేహితులుగా శశికుమార్, ఉన్నిముకుందన్ కీలకపాత్రలు పోషించారు. ఈ రూరల్ యాక్షన్ డ్రామాను ఆర్ఎస్ దురైసెంథిల్ కుమార్ డైరెక్ట్ చేశాడు. రూ. 20 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిస్తే.. రూ. 50 కోట్లకు పైగానే కలెక్షన్స్ సాధించింది. వెట్రిమారన్ కథ అందించాడు. భైరవంలో కూడా ముగ్గురు హీరోలు బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ నటించారు. గరుడన్ కథ నచ్చే తెలుగు ప్రేక్షకులకు కూడా చూపించాలని భైరవం తీస్తున్నట్లు దర్శకుడు విజయ్ కనకమేడల ఒక ఇంటర్వ్యూలో చెప్పాడు. అయితే, మాతృకతో పోలిస్తే మన ప్రేక్షకులకు నచ్చేలా అవసరమైన మార్పులు చేసి ఈ సినిమాను తెరకెక్కించామన్నారు. ఒరిజినల్ వర్షన్ చూసిన వాళ్లకి కూడా కొత్త అనుభూతిని అందించేలా ఈ కథలో మార్పులు చేసినట్లు ఆయన అన్నారు.


# రెండు వారాల్లో ప్రభాస్ 'ది రాజాసాబ్' టీజర్

పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం రాజా సాబ్ టాలీవుడ్ డైరెక్టర్ భలే భలే మొగాడివోయ్ ఫేమ్ మారుతి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు సమాచారం. అయితే ఈ మూవీ నుంచి తాజాగా ఒక అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మరో రెండు వారాల్లో రాజాసాబ్ టీజర్ రాబోతుందని బేబి నిర్మాత ఎస్‌కేఎన్ వెల్లడించారు. ఈ విషయాన్ని ఒక మూవీ ఈవెంట్‌లో ఆయన వెల్లడించారు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. హారర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. రిద్ధి కుమార్, సంజయ్ దత్ కీలక పాత్రల్లో మెరవనున్నారు.









# పవన్ ఎఫెక్ట్.. త్రివిక్రమ్‌తో చరణ్ మూవీ.. సుక్కు సినిమాకి బ్రేక్!

మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో వచ్చిన 'గుంటూరు కారం' (2024) సినిమా విడుదలై ఏడాదిన్నర దాటినప్పటికీ, ఆయన తదుపరి చిత్రంపై స్పష్టత లేకపోవడం టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. మొదట్లో అల్లు అర్జున్‌తో పాన్-ఇండియా చిత్రం కోసం ప్రణాళికలు సిద్ధం చేసినప్పటికీ, అది వర్కౌట్ కాలేదు. ప్రస్తుతం అల్లు అర్జున్.. తమిళ దర్శకుడు అట్లీతో ఓ చిత్రంలో నటిస్తున్నాడు. ఈ ప్రాజెక్టు 2026 వరకు పూర్తయ్యే అవకాశం లేకపోవడంతో, త్రివిక్రమ్ సినిమా తాత్కాలికంగా వాయిదా పడినట్లు మొన్నటిదాక ప్రచారం జరిగింది. ఇప్పుడు మొత్తానికి ఈ చిత్రం ఉండకపోవచ్చని టాలీవుడ్‌లో టాక్ నడుస్తోంది. బన్నీ ప్రాజెక్ట్‌ని పక్కకు పెట్టి రామ్ చరణ్‌తో పాన్ ఇండియా సినిమా చేసేందుకు త్రివిక్రమ్ రెడీ అవుతున్నాడట.

వెంకీ చిత్రం తర్వాత...

బన్నీ సినిమా వాయిదా పడడంతో త్రివిక్రమ్ ఈ గ్యాప్‌లో విక్టరీ వెంకటేశ్‌తో ఓ కామెడీ ఎంటర్‌టైనర్‌ను తెరకెక్కించేందుకు రెడీ అయ్యాడట. ఈ చిత్రం కథా చర్చలు పూర్తయి, మరికొద్ది రోజుల్లో సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉందని సమాచారం. ఇది పూర్తయిన తర్వాత బన్నీతో సినిమా చేస్తాడని మొన్నటి దాకా ప్రచారం జరిగింది. కానీ అది కూడా జరిగేలా లేదు. త్రివిక్రమ్ ఆ ప్రాజెక్టుని పూర్తిగా పక్కకు పెట్టేసి.. రామ్ చరణ్‌తో సినిమా చేసేందుకు ప్లాన్ చేస్తున్నాడు. పవన్ కల్యాణ్ చొరవతో రామ్ చరణ్ కోసం త్రివిక్రమ్ ఓ క్రేజీ కథను రెడీ చేశాడట. ఇటీవల ఈ కథను చరణ్‌కు చెప్పి ఒప్పించారట. ఈ చిత్రానికి త్రివిక్రమ్ సన్నిహితుడైన పవన్ కల్యాణ్ నిర్మాతగా వ్యవహరించబోతున్నట్లు సమాచారం. పెద్ది చిత్రం పూర్తయిన వెంటనే చరణ్ త్రివిక్రమ్ సినిమాని సెట్స్‌పైకి వెళ్తుందని టాలీవుడ్‌లో టాక్ నడుస్తోంది. వాస్తవానికి పెద్ది తర్వాత చరణ్ .. సుకుమార్‌తో సినిమా చేయాల్సింది. ఇటీవల సుకుమార్ కూడా తన తదుపరి సినిమా చరణ్‌తోనే అని ప్రకటించాడు. కానీ పవన్ కల్యాణ్ కారణంగా చరణ్.. సుక్కు ప్రాజెక్టుని పక్కకు పెట్టి..త్రివిక్రమ్ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట. ఈ చిత్రం తర్వాత సుకుమార్‌తో సినిమా చేయాలని భావిస్తున్నాడట. మరి సుక్కు అంతకాలం వెయిట్ చేస్తాడా లేదా మధ్యలో మరో హీరోని చూస్కొని సినిమా చేస్తాడా అనేది తెలియాల్సింది.

# విక్రమ్ సరసన క్రేజీ హీరోయిన్‌కు ఛాన్స్.. హిట్ కాంబినేషన్

చిత్రపరిశ్రమలో వైవిధ్య భరిత కథాచిత్రాలకు కేరాఫ్ చియాన్ విక్రమ్. ఈయన తాను నటించే ప్రతి చిత్రంలోనూ కొత్తగా కనిపించడానికి ప్రయత్నిస్తుంటారు. అలా ఇటీవల తంగలాన్, వీర ధీర సూరన్ చిత్రాల్లో నటించి తన ప్రత్యేకతను చాటుకున్నారు. కాగా తాజాగా విక్రమ్ తన 63వ చిత్రంలో నటించడానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రానికి మడోనా అశ్విన్ కథ, దర్శకత్వం బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇంతకుముందు మండేలా, మావీరన్ వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాలకు దర్శకత్వం వహించారన్నది గమనార్హం. కాగా ఈ క్రేజీ చిత్రాన్ని శాంతి పిక్చర్స్ సంస్థ నిర్మించనుంది. ఈ సంస్థ ఇంతకుముందు శివకార్తికేయన్ కథానాయకుడిగా మావీరన్ వంటి విజయవంతమైన చిత్రాన్ని నిర్మించిందన్నది గమనార్హం. కాగా తాజాగా విక్రమ్ హీరోగా నిర్మించే చిత్రానికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. అయితే ఇందులో విక్రమ్ సరసన నటించే హీరోయిన్ ఎవరన్నది ఆసక్తిగా మారింది. ఇప్పటికే నటి ప్రియాంక మోహన్, అలాగే శ్రీనిధిశెట్టిలలో ఒకరు నటింపజేసే ప్రయత్నాలు జరిగినట్లు సమాచారం. కాగా తాజాగా లక్కీ కథానాయకి మీనాక్షి చౌదరిని నటింపజేయడానికి చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ కన్నడ బ్యూటీ ఇటీవల తెలుగు, తమిళ భాషల్లో మంచి రేసింగ్‌లో ఉన్నారు. ఈమె ఇంతకు ముందు తమిళ్, తెలుగు భాషల్లో దుల్కర్ సల్మాన్‌కు జంటగా నటించిన లక్కీ భాస్కర్ చిత్రం మంచి విజయాన్ని సాధించింది. అలాగే వెంకటేష్ సరసన నటించిన తెలుగు చిత్రం సంక్రాంతికి వస్తున్నాం కూడా సూపర్ హిట్ అయింది. దీంతో ప్రస్తుతం ఈమె క్రేజీ కథానాయకిగా వెలుగొందుతున్నారు. కాగా మరోసారి తమిళంలో విక్రమ్‌తో జత కట్టడానికి రెడీ అవుతారా? అన్నది వేచి చూడాలి.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com